
ఈనాడు విశాఖపట్నం
సిటీ | గురువారం 31 ఆగస్టు 2017 | 16 పేజీలు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్
వివరాలు 12వ పేజీలో



హోరెత్తిన **జోరు వాన**
ఎక్కడికక్కడే ఆగిపోయిన రైళ్లు
వివరాలు ప్రధాన సంచికలో

జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయం



నీకిన్ని... నాకిన్ని!

వాటాలేసుకుని మరీ ఇళ్లను అమ్మేశారు

న్యూస్‌టుడే, గాజువాక

అవి నగరంలోని నిరుపేదలకు దక్కాల్సిన ఇళ్లు.. జీవీఎంసీ కార్యాలయంలోని ఇంటిదొంగలు పంచేసుకున్నారు. 'నీకిన్ని నాకిన్ని' అన్నట్లుగా వాటాలేసుకుని అమ్మేసుకున్నారు. ఈ వ్యవహారమంతా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం యూసీడీ విభాగం కనుసన్నల్లోనే జరిగిందన్నది తేటతెల్లమవుతోంది. పెదగంట్యాడ శివారు మదీనాబాగ్‌లో జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహపథకంలో 363 ఇళ్లను నకిలీ ధ్రువపత్రాలు, అలాట్‌మెంటు పత్రాలు సృష్టించి దొడ్డిదారిలో విక్రయించిన వ్యవహారంలో జోన్-5 ఏపీడీ మోహనరావు, పొరుగుసేవల ఉద్యోగి సూర్యప్రకాశ్‌లతో పాటు మరో 11 మందిని దువ్వాడ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తీగ లాగితే డొంక కదిలిన విధంగా ఈ చీకటి కోణంలో మొత్తం 37 మంది పాత్ర ఉన్నట్లు తేల్చారు. ఇక్కడొక్కటే కాదని నగర శివారులోని 1, 2 ,4 జోన్ల 'నెప్రూ' ఇళ్లల్లోనూ ఇంతకంటే ఎక్కువ మంది బినామీలు ఉన్నారని, ఇదంతా నగర కార్యాలయం నుంచే కథ నడిచిందని చెబుతున్నారు.

జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాల్లో బయటపడుతున్న అక్రమాలు

విద్యుత్తు సిబ్బంది మెడకు ఉచ్చు

వారెక్కడో...?: ★ 2014 నుంచి 2016 మధ్యలో ఈ ఇళ్లు చేతులు మారాయి. అప్పట్లో పని చేసిన యూసీడీ ఉన్నతాధికారులు, సిబ్బంది ఇప్పుడు లేరు. కొందరేమో పదవీ విరమణ చేశారు. దీంతో విచారణ ఎంతవరకు ముందుకు సాగుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క పెదగంట్యాడ 'నెప్రూ' ఇళ్ల ద్వారానే రూ. 2.91 కోట్లు చేతులు మారితే మిగిలిన చోట్ల చూసుకుంటే దాదాపు రూ. 10 కోట్లు ...మిగతా 7లో

13 మంది ఎన్నెన్ని ఇళ్లు అమ్మేశారో పోలీసులు లెక్క కట్టారు.అవి ఇలా...

ఎన్.కె. మోహనరావు, విశ్రాంత ఏపీడీ	110
వాసా మహేశ్వరరావు	77
సూర్య ప్రకాశ్‌రావు (పొరుగు సేవల ఉద్యోగి)	39
వీరభద్రం	40
వాతా నాగేశ్వరరావు	23
ఎస్.అప్పారావు	9
పిట్టా కొండబాబు	6
జి.గౌరు నాయుడు	7
ఎం. అంబేడ్కర్	2
సూరంగి గణేష్	3
మోద అమ్మోరు	3
భగత్	2
వెంపాడ వెంకటరావు	1

మిగిలిన 41 ఇళ్లపై స్పష్టత రావాల్సి ఉందని పోలీసులు తెలిపారు..

ప్రయాణికుల మనసు గెలిచేలా...

దూర ప్రాంతాలు వెళ్లే బస్సుల్లో సీసీ కెమెరాలు

దాతల సహకారంతో బస్టేషన్లకు అదనపు హంగులు

డ్రోన్ల సాయంతో ఆర్టీసీ భూముల మ్యాపింగ్

ఖాళీ స్థలాల్లో మినీ థియేటర్లు


దూరప్రాంత సర్వీసుల డ్రైవర్లకు బస్సులోనే టీ.. కాఫీలు..

"సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యం.. ప్రయాణికుల భద్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో.. ఆర్టీసీ డ్రైవర్లకీ అంతే ప్రాధాన్యం ఇస్తాం.. డ్రైవర్ ఆరోగ్యంగా.. ఉత్సాహంగా ఉండాలి.. సకాలంలో.. సురక్షితంగా బస్సులను గమ్యస్థానాలకు చేర్చాలి.. నిరంతరం ప్రమాద రహిత ప్రయాణం సాగాలి.. ఇందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం."

నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల దిశగా మళ్లించడానికి, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సేవలందించడానికి శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) విశాఖ రీజియన్ ప్రాంతీయ మేనేజర్ జి.సుధేష్‌కుమార్ ...మిగతా 7లో

ఈనాడు, విశాఖపట్నం

"దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో డ్రైవర్ పక్కనే రోడ్డు కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. డ్రైవరు బస్సు నడిపే విధానంతోపాటు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాల రాకపోకల తీరు నమోదవుతాయి. ఈ ఫీడ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి డ్రైవర్లకు నైపుణ్యంపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదాలు జరిగితే.. ఎవరి తప్పిదమో కూడా కెమెరాల్లో నమోదవుతుంది. గతంతో పోలిస్తే ఆర్టీసీలో ప్రమాదాల తీవ్రత తగ్గింది. ప్రతి లక్ష కిలోమీటర్లకు ప్రమాదాలు లెక్కిస్తాం. గతేడాది ఏప్రిల్ నుంచి జులై వరకు 32 ప్రమాదాలు జరగ్గా తొమ్మిది మంది మృతి చెందారు. 28 మంది గాయపడ్డారు. ఈ ఏడాది అదే కాలంలో 25 ప్రమాదాలు జరగ్గా.. ముగ్గురు మృతి చెందారు.. 13 మందికి గాయాలయ్యాయి. డ్రైవర్ల ఆరోగ్య స్థితికి సంబంధించి 45ఏళ్లలోపు వయసున్న వారికి మూడేళ్లకోసారి.. 45ఏళ్లు దాటాక ఏడాదికోసారి పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఇబ్బందులుంటే సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నాం."



ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ సుధేష్ కుమార్

జారిపడ్డ బండరాయి



వర్షం కురిస్తే చాలు సింహాచలం అప్పన్న ఘాట్ రోడ్డులో కొండరాళ్లు జారి పడుతున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అడపాదడపా రాళ్లు జారిపడ్డాయి. బుధవారం వేకువజామున సుమారు నాలుగు టన్నుల బరువుగల పెద్ద కొండ రాయి ఘాట్‌రోడ్డుపైకి దూసుకొచ్చింది. ఆ సమయంలో వాహనాల రాకపోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. అధికారులు వెంటనే స్పందించి, రాయిని పొక్లయిన్‌తో తొలగించారు. ఘాట్ రోడ్డులో కొన్ని మలుపుల వద్ద చెట్ల కొమ్మలు బాగా పెరగడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. రక్షణ గోడవైపు తుప్పలు లేకుండా శుభ్రం చేయగలిగితే ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. - న్యూస్‌టుడే, సింహాచలం

నేరాలకు అడ్డా..!

➡ మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాలు కేంద్రంగా..
➡ ఆరు నెలల కాలంలో అరవైకి పైగా దొంగతనాలు

న్యూస్‌టుడే - పీఎంపాలెం, మధురవాడ

ఏడాది క్రితం రత్నగిరి కాలనీలో వృద్ధ దంపతులను తాళ్లతో బంధించి 30 తులాల బంగారు నగలు దోచుకున్నారు.......

ఆరు నెలల క్రితం చంద్రంపాలెంలో కేజీహెచ్ ఉద్యోగి నివాసంలో 24 తులాల బంగారం చోరీ చేశారు......

రెండు రోజుల క్రితం పీఎంపాలెంలో ట్రాఫిక్ స్టేషన్‌కు అడుగు దూరంలో ఉన్న ఓ ఇంట్లో నగల వ్యాపారిని మోసం చేసి మూడు కిలోల బంగారు వస్తువులు ఎత్తుకు పోయారు....

మధురవాడ పరిసర ప్రాంతాల్లో గత ఏడాది కాలంగా జరిగిన చోరీల్లో ఇవి కొన్ని మాత్రమే.... ఇలాంటి ఎన్నో ఘటనలు నివాస సముదాయాల మధ్య పక్కింటి వారికి కూడా తెలియకుండా తరచూ జరుగుతూనే ఉన్నాయి. ప్రశాంతతకు మారుపేరైన మధురవాడ, పీఎంపాలెం, కొమ్మాది ప్రాంతాలు కొంతకాలంగా నేర ఘటనలకు అడ్డాగా మారుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా నివాసాలు, ఆలయాల్లో చోరీలు, గొలుసు దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. నివాస సముదాయాల మధ్య గంజాయి, అక్రమ గుట్కా నిల్వలు సైతం బయట పడుతున్నాయి. ప్రధానంగా బహుళ అంతస్థుల భవన సముదాయాలు కేంద్రంగా ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వచ్చిన వ్యక్తులు ఎలాంటి వారో చూడకుండా ఎక్కువ నగదుకు ఆశపడి ఇళ్లను యజమానులు అద్దెకు ఇవ్వడం వల్ల నేరాల సంఖ్య పెరగడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సంబంధిత ప్రాంతాల్లో మరిన్ని నేర ఘటనలు పెరిగే ఆస్కారం ఉందని పలువురు వాపోతున్నారు. చోరీ జరిగిన తర్వాత మేల్కొనే కన్నా ముందుగానే స్పందించడం వల్ల నేరాల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు.



మోసగించి బంగారం దోపిడీపై పోలీసులకు వివరాలు తెలియజేస్తున్న బాధిత వ్యాపారి

ఇలా చేయాలి....

★ నివాసాలు అద్దెకు ఇచ్చే ముందు వారి ఆధార్‌కార్డులు, ఉద్యోగ, వ్యాపార వివరాలను పరిశీలించాలి.
★ ప్రతి బహుళ అంతస్థుల భవన సముదాయం వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
★ ఇంట్లో అద్దెకు దిగిన వ్యక్తుల తీరు తెన్నులను ఓ కంట కనిపెడుతూ ఉండాలి. అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
★ విలువైన వస్తువులు చేతులు మారే క్రమంలో ఒంటరిగా తెలియని చోటికి వెళ్లి వ్యవహారం చేయకూడదు.

మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో ఇటీవల జరిగిన కొన్ని చోరీలు

✦ బోరవానిపాలెంలో ఇటీవల ఓ ఇంట్లో దొంగలు పడి మూడున్నర తులాల బంగారు నగలు దోచుకుపోయారు.
✦ గత నెల 22న మధురవాడలో మహిళ మెడలో రెండు తులాల పుస్తెలతాడు తెంపుకొని దొంగలు పరారయ్యారు.
✦ పీఎంపాలెం రెండో బస్‌స్టాప్ సమీపంలో రెండు నెలల క్రితం ఐదు తులాల బంగారు నగల అపహరణ.
✦ అయోధ్యనగర్ కాలనీలో మల్లికార్జునస్వామి ఆలయంలో పది తులాల వెండి, ఒక తులం బంగారు వస్తువుల చోరీ.
✦ చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో మూడు తులాల బంగారు నగల దోపిడీ.

రెండేళ్లుగా పీఎంపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో చోరీల వివరాలు

సంవత్సరం	నివాసాలు, ఆలయాల్లో	దారి దోపిడీలు	గొలుసు దొంగతనాలు
2016	64	03	11
2017	54	01	10

మరింత పటిష్టంగా నిఘా వ్యవస్థ

మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో నివాసాల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ప్రజలకు రక్షణ కల్పించేందుకు నిఘా వ్యవస్థను పటిష్ఠ పరుస్తున్నాం. ఇప్పటికే పెట్రోలింగ్ తదితర వాహనాల ద్వారా గస్తీ పెంచాం. నేర ఘటనలపై ఏమాత్రం అనుమానం కలిగినా ప్రజలు తక్షణం మాకు సమాచారం అందించాలి. బహుళ అంతస్థుల భవన సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. దీనిపై ఇటీవల పలుచోట్ల సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం.

–కె.లక్ష్మణమూర్తి, పీఎంపాలెం సీఐ

బంగారు నగల దోపిడీ కేసులో దర్యాప్తు వేగవంతం

రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలకు మూడు బృందాలు పయనం

నగరంలో సంచలనం సృష్టించిన నగల దోపిడీ కేసులో నిందితులను పట్టుకోవడానికి నగర పోలీస్ యంత్రాంగం ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. మంగళవారం పోతిన మల్లయ్యపాలెంలో బంగారం వ్యాపారి వెంకటరమణను రాకేష్‌కుమార్ బృందం దోపిడీ చేసి 3 కిలోల ఆభరణాలతో పరారైన ఘటన తెలిసిందే. దీనిపై నగర నేరవిభాగం డీసీపీ షిమోషి బాజ్‌పేయ్ ఆధ్వర్యంలో సీసీ సెల్ ఏసీపీ గోవిందరావు మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేస్తున్నారు. రాకేష్‌కుమార్ స్వరాష్ట్రం రాజస్థాన్‌తో పాటు ఒడిశా, గుంటూరు జిల్లా మంగళగిరి తదితర ప్రాంతాలకు పోలీసులు వెళ్లారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాకేష్ కుమార్ పథకం ప్రకారమే ఈ దోపిడీకి వ్యూహరచన చేసి నాలుగు రోజుల ముందుగా ముగ్గురు యువకులను సిద్ధం చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు రాకేష్‌కుమార్ సోదరుడు కూడా ఈ దోపిడీలో ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. బాధితుడు వెంకటరమణ గత చరిత్రను అతడికి ఉన్న వ్యాపారాలు తదితర వాటిని పరిశీలించడానికి పోలీసులు గుంటూరు పయనమయ్యారు. ఒకే వ్యవహారంలో మూడు కిలోల బంగారు ఆభరణాలు విక్రయానికి తెచ్చారంటే అతడి వెనుక గల వ్యాపార చరిత్రపై ఆరా తీస్తున్నారు. ఈ కేసులో వీలైనంత త్వరగా నిందితులను పట్టుకొని చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడానికి పోలీసులు కృషి చేస్తున్నారు.

ముగ్గురు మాయ లేడీలకు బేడీలు

మరో సహాయకుడి అరెస్టు ❏ 24 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

గాజువాక, న్యూస్‌టుడే: ప్రయాణికుల మాదిరిగా ఆటోలు, బస్సులు ఎక్కుతారు. తోటి ప్రయాణికులను మాటల్లో పెట్టి చాకచక్యంగా బ్యాగులు, జేబులు కత్తిరించి ఏమీ ఎరగనట్లు బయటపడతారు. దొంగిలించిన సొత్తును వాటాలు వేసుకుని పంచుకుంటారు. విశాఖ నగరాన్ని వేదికగా చేసుకుని నేర పరంపర కొనసాగిస్తున్న ముగ్గురు మహిళా ముఠా సభ్యులు, మరో ప్రధాన నిందితుడిని గాజువాక క్రైం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి 24 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గాజువాక పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్ రావు, సీఐ కె.పైడపునాయుడు వివరాలు వెల్లడించారు.

విశాఖ గ్రామీణ జిల్లా చీడికాడ మండలం అప్పలరాజుపురానికి చెందిన గంతా నూకరత్నం (అలియాస్ మేకల రత్నం-30), మారుతి నాగరాజు(30), మాడుగుల మండలం తూడువీధి ప్రాంతానికి చెందిన మేకల భవానీ (25), రావుల దుర్గ (34) రద్దీ మార్గాల్లో బస్సులు, ఆటోల్లో లగేజీతో తిరిగే ప్రయాణికులను గుర్తించి చోరీకి పథక రచన చేస్తారు. ఆటోలో ప్రయాణికుల్లా కూర్చునే ఈ నలుగురు ఒకరికి ఒకరు తెలియనట్లుగా వ్యవహరిస్తారు. తోటి ప్రయాణికులను మాటల్లో పెట్టి బ్యాగులను కత్తిరించి బంగారు వస్తువులను కాజేసేవారు. బస్సు ఎక్కే క్రమంలో ఒకరినొకరు తోసుకుంటుంటే వీరు జేబులు కత్తిరించేస్తారు. ఇలా గాజువాక, స్టీల్‌ప్లాంటు, పెందుర్తి, ఎయిర్‌పోర్టు, గోపాలపట్నం ప్రాంతాల్లో చోరీలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్నారు. ఈ ముఠాపై పోలీసులు నిఘా ఉంచారు. ఎట్టకేలకు బుధవారం జింక్ గేటు వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 24 తులాల బంగారు ఆభరణాలు, రూ. 4వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. సీఐ పైడపు నాయుడు ఆధ్వర్యంలో క్రైం ఎస్ఐలు ఎన్.అశోకచక్రవర్తి, ఎన్.సునీల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు, సీఐ పైడపునాయుడు. వెనుక వరుసలో తలదించుకున్న నిందితులు

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

పెదవాల్తేరు: వినాయక చవితి సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి కత్తిపోట్లకు గురికాగా.. ఆ సంఘటనలో నిందితుడు పీతల సంతోష్ కుమార్(29)ను ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. సి.ఐ మళ్ల మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై ధర్మేందర్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రస్తుతం గాయపడిన శ్యామ్‌కుమార్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు.

రహదారి ప్రమాదంలో హెచ్‌ఎం దుర్మరణం



పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి గ్రామీణ మండలం బొడ్డపూడివానిపాలెం వద్ద గురువారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు దుర్మరణం చెందారు. పెందుర్తి ఎస్ఐ అప్పలరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేపగుంట సమీపంలోని సంతోష్‌నగర్‌కు చెందిన బోడపాటి డేవిడ్ విజయ్‌కుమార్ (56) ఆనందపురం మండలం రామవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై పాఠశాలకు బయలుదేరారు. మార్గమధ్యంలో బొడ్డపూడివానిపాలెం వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొనడంతో ఆయన తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డేవిడ్ విజయ్‌కుమార్ మృతి చెందారు. పెందుర్తి సీఐ జె.మురళి ఆధ్వర్యంలో ఎస్ఐ అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయ్‌కుమార్ భార్య వాణి ఆనందపురం మండలం భీమన్నదొరపాలెం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. వారికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బ్యాంకుకు నష్టం తెచ్చిన కేసులో జైలు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: అధికార దుర్వినియోగానికి పాల్పడి బ్యాంకుకు నష్టం వాటిల్లేటట్టు చేసిన బ్యాంకు మేనేజరు, ఇద్దరు వ్యాపారులకు ఒక్కొక్కరికి రెండేళ్ల చొప్పున జైలుశిక్షతో పాటు బ్యాంకు మేనేజరుకు రూ. 6 వేలు, వ్యాపారులిద్దరికీ చెరో రూ. 8 వేల చొప్పున జరిమానా విధిస్తూ రెండో అదనపు సీబీఐ కేసుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులోని స్టేట్‌బ్యాంకు శాఖ మేనేజరుగా 2009-10కాలంలో పసర కొండ వెంకటరామసుబ్రహ్మణ్యం విధులు నిర్వర్తించేవారు. అదే ప్రాంతానికి చెందిన వ్యాపారులు సబ్బెళ్ల వీరవెంకటసత్యనారాయణ, సబ్బెళ్ల గంగాలక్ష్మిలతో కలసి నేరపూరిత కుట్రకు పాల్పడి, బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 1.02 కోట్లకు పైగా రుణాలు పొందారు. వీరి చర్యల వల్ల బ్యాంకుకు రూ. 98.78 లక్షల నష్టం వాటిల్లింది. సీబీఐ నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

కాలం చెల్లిన ఆహార పదార్థాల స్వాధీనం

మాధవధార: కాలపరిమితి ముగిసిన, నిల్వ ఉన్న పదార్థాలను పలు ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణల మేరకు తిరుమల, సూర్యకుమారి ఏజెన్సీలకు చెందిన గోదాములపై బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్స్‌ఫోర్స్‌మెంటు, ఆహార తనిఖీ, పౌరసరఫరాల అధికారులు దాడులు నిర్వహించారు. ఈ ఏజెన్సీలకు సంబంధించి మాధవధార వుడా కాలనీలో ఉన్న మూడు గోదాములలో దాడులు నిర్వహించి బాదం మిల్క్ పౌడర్, చాక్లెట్లు, పంచదార, నూనెల ప్యాకెట్లపై ముద్రించిన తేదీలను తనిఖీ చేశారు. నిఘా విభాగం ఎస్పీ డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తిరుమల, సూర్యకుమారి ఏజెన్సీల ద్వారా వీరు వివిధ రకాల ఆహార పదార్థాలను పలు ప్రభుత్వ వసతిగృహాలు, దేవాలయాలకు సరఫరా చేస్తున్నారన్నారు. కాలపరిమితి ముగిసిన పదార్థాలను కలిపి సరఫరా చేస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. కాలపరిమితి ముగిసిన పలు రకాల పదార్థాలను గోదాముల్లో నిల్వ ఉంచినట్లు గుర్తించి సుమారు రూ. 3 లక్షల సామగ్రి సీజ్ చేసినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి కొన్ని పదార్థాల నమూనాలు సేకరించి హైదరాబాద్‌లోని ఫుడ్ కంట్రోల్ విభాగానికి పంపించామన్నారు. యజమాని గణేష్‌ను అదుపులోకి తీసుకొని పూర్తి సమాచారం రాబట్టనున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే ప్రాంతంలో మూడు చోట్ల గోదాములున్నాయని, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న గోదాములను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంటు డీఎస్పీ సి.ఎం.నాయుడు, ఎస్.ఐ. ఎస్.రమేష్, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, జోన్-4 ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పాల ప్యాకెట్లను పరిశీలిస్తున్న నిఘా అధికారులు



విలువిద్య పోటీల్లో బాణాలు ఎక్కుపెట్టిన విద్యార్థులు

✦ విలువిద్య, రైఫిల్ షూటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

✦ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

గురి కుదిరింది..



పరవాడ, న్యూస్‌టుడే

విలువిద్య, రైఫిల్ షూటింగ్ క్రీడలు, సాధారణ ఆటలతో పోల్చుకుంటే భిన్నమైనవి. ఇందులో రాణించాలనుకునే క్రీడాకారులకు ఏకాగ్రత, సహనం, పట్టుదలతో పాటు నిత్యం కఠోర సాధన అవసరం. క్లిష్టమైన క్రీడలైనా.. ఇటీవల నగర విద్యార్థులు విలువిద్య, రైఫిల్ షూటింగ్‌లపై మక్కువ పెంచుకుంటున్నారు. తల్లిదండ్రులు ఇస్తున్న ప్రోత్సాహంతో దూసుకెళుతున్నారు. ఈ మేరకు సోమవారం స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూలు వేదికగా జరిగిన జిల్లా స్థాయి అండర్ -14, 17 విలువిద్య, రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా నలు మూలల నుంచి విలు విద్య పోటీలకు 50 మంది, రైఫిల్ షూటింగ్ పోటీలకు 35 మంది హాజరయ్యారు. వీరిలో పలువురు సత్తాచాటి త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై శభాష్ అనిపించుకున్నారు.

ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధిండమే లక్ష్యం



ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని లక్ష్యంగా పెటుకున్నా. రైఫిల్ షూటింగ్‌లో ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనే పట్టుదలతో 3ఏళ్లుగా కోచ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నా. నిత్యం రెండు గంటల పాటు నైపుణ్యాలు మెరుగు పరచుకోవడంపై దృష్టి సారిస్తున్నా. నాన్న గణేష్‌చౌదరి వ్యవసాయం చేస్తారు. అమ్మ మాధవి గృహిణి. ప్రస్తుతం జరిగిన అండర్-17 జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ బాలుర విభాగ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా.

✦ గతంలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో బంగారం, కాంస్యం, జిల్లా స్థాయిలో బంగారం, కాంస్యం పథకాలు సాధించా. భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించడమే లక్ష్యం

– ఎ.దామోదర్, ఎలమంచిలి దరి అడ్డురోడ్డు

పోటీతత్వం పెరిగింది..



గతంలో నగరంలో జరిగిన జాతీయ స్థాయి విలువిద్య పోటీలను చూడటానికి వెళ్లా. ఆ నాటి నుంచి క్రీడపై ఆసక్తి పెరిగింది. ఉక్కునగరం డీపీఎస్‌లో 7వ తరగతి చదువుతున్నా. నాన్న కనకరాజు స్టీలు ప్లాంటులో ఏజీఎం, అమ్మ మాధవి గృహిణి.

✦ రెండేళ్లుగా కోచ్ వద్ద నిత్యం 2గంటల పాటు శిక్షణ పొందుతూ నైపుణ్యాలు పెంచుకున్నా. విలువిద్య వల్ల చరుకుదనం, క్రమశిక్షణ, పోటీతత్వం అలవడింది. ప్రస్తుతం జరిగిన అండర్-14 జిల్లా స్థాయి బాలికల విభాగంలో ద్వితీయస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా.

✦ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడానికి ఇక నుంచి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 3గంటలపాటు సాధన చేస్తా. గతంలో జిల్లా స్థాయిలో రజత పతకం కైవసం చేసుకున్నా. జాతీయ స్థాయిలో పతకం సాధించడమే నా లక్ష్యం.

– పి.లాస్య, ఉక్కునగరం

దేశానికి పేరు తెస్తా...



మాది వ్యవసాయం కుటుంబం. స్వగ్రామం ఒడిశా. నాన్న చిత్తరంజన్ స్వేన్ వ్యవసాయం చేస్తారు. అమ్మ ఆదిలక్ష్మి గృహిణి. రైఫిల్ షూటింగ్‌పై ఉన్న మక్కువతో ఇక్కడి పి.భోనంగిలోని ఓ పాఠశాలలో చేరి 8వ తరగతి చదువుతున్నా. ✦ గత నాలుగు నెలలుగా కోచ్ వద్ద శిక్షణ పొందుతున్నా. జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14 పిస్టల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించా.

✦ గతంలో జిల్లా స్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించా. రైఫిల్ షూటింగ్ వల్ల చదువుపై దృష్టి పెరిగి ర్యాంకు కూడా మెరుగుపడింది. మున్ముందు జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరుతేవడమే నా ముందున్న లక్ష్యం.

– ఆశీష్‌స్వేన్, పి.భోనంగి

తొలుత ఇబ్బందులు పడ్డా..



రైఫిల్ షూటింగ్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్న వయస్సులోనే శిక్షణ తీసుకోవాలనుకున్నా. మా ప్రాంతంలో కోచ్ లేకపోవడంతో కుదరలేదు. ప్రస్తుతం విశాఖ సీతమ్మధార దరి ఓ పాఠశాలలో 8వ తరగతి చదువున్నా. ఆ పాఠశాలలో కోచ్ ఉండటంతో 4 నెలలుగా శిక్షణ తీసుకుంటున్నా. ఏకాగ్రతతో కూడిన క్రీడ కావడంతో తొలుత ఇబ్బందులు పడ్డా. కోచ్, ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో నాలో పట్టుదల పెరిగింది. నిత్యం రెండున్నర గంటలు సాధన చేస్తున్నా. జిల్లా స్థాయి పోటీల్లో తొలిసారిగా పాల్గొని తృతీయస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం సంతోషంగా ఉంది.

– కె.శ్రావణి, మద్దిలపాలెం



రైఫిల్ షూటింగ్ పోటీల దృశ్యం

జాతీయస్థాయికి అర్హత సాధించా..



నా స్నేహితులు విలువిద్యలో రాణిస్తున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని శిక్షణ పొందుతున్నా. పాడేరు మోదమాంబ విద్యామందిరంలో 8వతరగతి చదువుతున్నా. నాన్న ధరేంద్ర ఉపాధ్యాయుడు, అమ్మ పద్మ గృహిణి. ఉదయం నుంచి సాయంత్రం వరకు చదువుపై దృష్టి పెడుతున్నాం. సాయంత్రం విలువిద్య సాధనకు గంటన్నర సమయం కేటాయిస్తున్నా. ప్రస్తుతం అండర్-14 జిల్లా స్థాయి బాలుర విభాగ విలువిద్య పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. – బి.నరేంద్ర, సుండ్రుపుట్టు, పాడేరు మండలం

జవాన్లను ఆదర్శంగా తీసుకున్నా..



నాన్న రాజేశ్‌మిట్టల్ నేవీ అధికారి. అమ్మ శాలినిమిట్టల్ ఉద్యోగి. దేశరక్షణలో భాగంగా ప్రాణాలను లెక్క చేయని జవాన్లను ఆదర్శంగా తీసుకున్నా. రైఫిల్ షూటింగ్‌లో సాధన చేస్తున్నా. మాది దిల్లీ. కూర్మన్నపాలెం దరి శివాజీనగర్‌లో నివాసం ఉంటున్నాం. ఏడాది కాలంగా రైఫిల్ షూటింగ్‌లో కోచ్‌వద్ద శిక్షణ తీసుకుని నైపుణ్యాలు పెంచుకుంటున్నా. ✦ జిల్లా స్థాయి అండర్-17 బాలికల రైఫిల్ షూటింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించా. – రాశీమిట్టల్, అగనంపూడి దరి శివాజీనగర్

సెప్టెంబరు 4 నాటికి వ్యాక్సినేషన్ పూర్తి చేయండి

వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: తట్టు, రూబెల్లా వ్యాక్సినేషన్ ప్రక్రియను శతశాతం అమలయ్యేలా చూడాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ఆయన జిల్లాలో ఉన్న 96 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, నగరంలోని ఎన్టీఆర్ వైద్య కేంద్రాల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయసు పిల్లలందరికీ సెప్టెంబరు 4లోపు తప్పనిసరిగా తట్టు, రూబెల్లా సూది మందును వేయాలని తెలిపారు. ఏ ఒక్కరినీ మినహాయించరాదన్నారు. అవసరమైతే పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ శాతం ఎక్కడ నమోదైతే ఆయా ప్రాంతాలకు ప్రత్యేక వైద్య బృందాలను పంపాలని ఆదేశించారు. నగర పరిధిలో మున్సిపల్ పాఠశాలలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారందరికీ టీకాలు వేయించాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్, వైద్యాధికారిణి డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

జిల్లా ప్రధాన న్యాయస్థానం పీపీగా నాయుడు



విశాఖ లీగల్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది పి.ఎస్.నాయుడు జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లపాటు జిల్లా ప్రధాన న్యాయస్థానం పరిధిలోకి వచ్చే అన్ని క్రిమినల్ కేసులను పి.ఎస్.నాయుడు ప్రభుత్వం తరఫున వాదిస్తారు. 22 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో ఉన్న పి.ఎస్.నాయుడు పలు సంస్థలకు న్యాయ సలహాదారుడిగా పనిచేశారు. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూసర్లబాలకృష్ణ, కాండ్రేగుల జగదీశ్వరరావు, బార్‌కౌన్సిల్ సభ్యులు ఎస్.కృష్ణమోహన్, సిహెచ్.మాధవీలత, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.రామ్మూర్తినాయుడు హర్షం ప్రకటించారు.

అంతర్జాతీయ స్థాయిలో విశాఖ ఫిన్‌టెక్ వ్యాలీ

✦ ప్రభుత్వ ఐ.టి. జె.ఎ.చౌదరి ✦ ఫిబ్రవరిలో ఫిన్‌టెక్ ఫెస్టివల్

మధురవాడ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖలో ఫిన్‌టెక్ వ్యాలీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతోందని అది భారతదేశానికే కాకుండా ప్రపంచం మొత్తానికి కూడా ప్రధాన కేంద్రంగా కూడా మారే అవకాశం ఉందని రాష్ట్రప్రభుత్వ ఐ.టి. సలహాదారు జె.ఎ.చౌదరి పేర్కొన్నారు. బుధవారం ముంబయిలో ఫిన్‌టెక్‌వ్యాలీ యాక్సెలెరేటర్ కార్యక్రమాలను ఆవిష్కరించింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ విశాఖను ఫిన్‌టెక్‌వ్యాలీగా మార్చేందుకు అవసరమైన సమగ్ర మౌలిక వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కార్యక్రమాల్ని వేగంగా అభివృద్ధి చేసేందుకు వీలుగా పరిశ్రమ నిపుణులతోపాటు విద్యావేత్తలు, పెట్టుబడిదారులను ఒక వేదికపైకి తెచ్చి ఆ రంగ అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విశాఖను ఫిన్‌టెక్ వ్యాలీగా దశలవారీగా ఏవిధంగా అభివృద్ధి చేయాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గసూచి(రోడ్‌మ్యాప్) అభివృద్ధి చేసి పలు కార్యక్రమాల్ని చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగా అక్టోబరులో బ్లాక్ చెయిన్ బిజినెస్ సదస్సు, వచ్చే ఫిబ్రవరిలో ఫిన్‌టెక్ ఫెస్టివల్ కూడా నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో డిజిటల్ భవిష్యత్తుకు బ్లాక్‌చెయిన్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి అనేది కీలకంగా మారబోతోందని గుర్తుచేశారు.

భీమిలి

తాగునీటి కొళాయిలు రాక అవస్థలు

తగరపువలస: జీవీఎంసీ పరిధిలోని తగరపువలస, భీమిలి, చిట్టివలస, సంగివలస ప్రాంతాల్లో నాలుగురోజులుగా కొళాయిలు రావడం లేదు. బురదశాతం ఎక్కువగా ఉండడంతో నీటిని విడుదల చేయడంలేదు. అంతకుముందు కూడా ఓ 4జీ సెల్‌ఫోను కంపెనీ అండర్‌గ్రౌండ్ కేబుళ్ల కోసం పైపులైన్లు తవ్వేసి ధ్వంసం చేయడంతో కొద్దిరోజులు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం భీమిలి, తగరపువలస పట్టణాల ప్రజలు మంచినీటికి అల్లాడుతున్నారు.

చందాదారుల శ్రేయస్సే లక్ష్యంగా వారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు చిట్టివలస కార్మిక రాజ్య బీమా సంస్థ(ఈఎస్ఐ) మేనేజరు పి.రఘునాథ్ తెలిపారు. తమ సంస్థలో చందాదారులుగా ఉన్న కార్మికులకు, ఉద్యోగులకు అందిస్తున్న నగదు, వైద్యపరమైన ప్రయోజనాలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వివరించారు.

– న్యూస్‌టుడే, తగరపువలస

ముఖాముఖి

ఫోన్ నంబర్లు

పి.రఘునాథ్(ఈఎస్ఐ మేనేజరు)	7731894160
డాక్టర్ జి.శ్రీధర్(ఈఎస్ఐ వైద్యులు)	9949308063
కార్యాలయం ఫోను నంబరు:	08933 275167

చందాదారుల శ్రేయస్సే లక్ష్యం

గణాంకాలు

★ కేంద్రం	చిట్టివలస ఈఎస్ఐ
★ కంపెనీలు	48
★ చందాదారులు	8305

★ *ప్రశ్న: మీ కేంద్రం పరిధిలో ఎంతమందికి సేవలు అందిస్తున్నారు?*

★ **మేనేజరు:** *భీమిలి, ఆనందపురం, పద్మనాభం, భోగాపురం మండలాల పరిధిలోని దాదాపు 48 పరిశ్రమలు/కంపెనీల్లో పనిచేస్తున్న 8305 మంది కార్మికులకు నగదు, వైద్య సేవలను అందిస్తున్నాం. చందాదారుని కుటుంబసభ్యులు స్థానికంగా ఉంటే 37, 105 ఫారాలు అవసరం లేదు. దూరంగా ఉన్నవారు అక్కడి ఈఎస్ఐలు, రిఫరల్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలంటే ఈరెండు గుర్తింపు పత్రాలు ధ్రువీకరణకు తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలి.*



ఈఎస్ఐ మేనేజరు రఘునాథ్

★ *ప్రశ్న: చందాదారులుగా చేరడం ఎలా?*

★ **మేనేజరు:** *పదిమంది దాటి పనిచేసిన ఏదు కాణం, పరిశ్రమ అయినా ఈఎస్ఐ పరిధిలోకి వస్తుంది. సంబంధిత రిజిస్ట్రేషన్, లైసెన్సు పొందిన తర్వాత మా కార్యాలయంలో సంప్రదిస్తే ఈఎస్ఐ సేవలు వర్తింపజేస్తాం. ఇ-పచాన్ కార్డు(ఎలక్ట్రానిక్ గుర్తింపు కార్డు) ప్రతి ఒక్కరూ పొందాలి. దీనికి ఆధార్ నంబరును తప్పక అనుసంధానం చేసుకోవాలి.*

★ *ప్రశ్న: మీ సంస్థ నుంచి ప్రయోజనాలు పొందేందుకు చందా ఎంత చెల్లించాలి?*

★ **మేనేజరు:** *కార్మికుడు, ఉద్యోగి తన నెలసరి వేతనంలో 1.75%, యజమాని కార్మికుని నెలసరి వేతనంలో 4.75% చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులు, చందా స్వీకరణ లావాదేవీలన్నీ ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయి.*

★ *ప్రశ్న: చందాదారులకు కల్పిస్తున్న వైద్యపరమైన ప్రయోజనాలేమిటి?*

★ **మేనేజరు:** *ప్రాథమిక, ద్వితీయ, సూపరు స్పెషాలిటీ వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నాం. చిట్టివలస వైద్యకేంద్రంలో సోమవారం నుంచి శనివారం వరకూ ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుంచి నాలుగు గంటల వరకూ వైద్యసేవలు అందుబాటులో ఉంటాయి. మెరుగైన చికిత్స కోసం మల్కాపురంలోని ఈఎస్ఐ ఆసుపత్రికి పంపిస్తాం. ప్రయివేటు సూపరు స్పెషాలిటీ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న వైద్య, ఔషధ ఖర్చులను ఈఎస్ఐ చెల్లిస్తుంది.*

★ *ప్రశ్న: చందాదారులైన కార్మికులకు అందిస్తున్న నగదు ప్రయోజనాలు వివరిస్తారా?*

★ **మేనేజరు:** *అనారోగ్యం, అస్వస్థతకు గురైతే ఏడాదికి 91రోజులు రోజువారీ వేతనంలో 70%, దీర్ఘకాలిక రోగులకు 730 రోజులకు రోజువారీ వేతనంలో 80% చెల్లిస్తాం. విధినిర్వహణలో గాయపడినా, డ్యూటీకి వెళ్తుండగా, వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగి గాయపడితే రోజువారీ వేతనంలో 90%, ఒకవేళ చనిపోతే డిపెండెంట్స్ (కుటుంబ సభ్యులు)కు నెలవారీ జీతంలో 90% వేతనంగా ఇస్తాం. భార్య, పిల్లలు ఏస్థాయిలో ఎంతటి ఆదాయం ఉన్నా, ఉద్యోగం ఉన్నా లబ్ధిదారులే. తల్లిదండ్రులైతే నెలవారీ వేతనం రూ.5వేలు మించనివారికే ఈ ప్రయోజనం వర్తిస్తుంది. అత్తమామలకు ఈ ప్రయోజనం వర్తించదు. ప్రసూతి ప్రయోజనం మహిళలకు పూర్తిగా 100% నెలసరి వేతనాన్ని 26 వారాల పాటు అందిస్తాం.*

వేళలు

ఈఎస్ఐ స్థానిక కార్యాలయం: సోమవారం నుంచి శుక్రవారం వరకూ ప్రతిరోజూ ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.45 గంటల వరకూ

ఈఎస్ఐ వైద్యకేంద్రం : సోమవారం నుంచి శనివారం వరకూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ

ఉద్యోగులు, సిబ్బంది

★ *కార్యాలయంలో మేనేజరు, కోశాధికారి, లోయర్ డివిజన్ క్లర్క్(ఎల్‌డీసీ), మల్టీ టాస్కింగ్ స్టాఫ్(ఎంటీఎస్)*

★ *వైద్యకేంద్రంలో డాక్టర్, ఫార్మాసిస్టు, నర్సు*



చిట్టివలస ఈఎస్ఐ వైద్యకేంద్రం

★ *ప్రశ్న: మీసంస్థ నుంచి అందిస్తున్న ఇతర ప్రయోజనాలేమిటి?*

★ **మేనేజరు:** *ప్రసవ ఖర్చులుగా రూ.5వేలు, దహన ఖర్చులుగా రూ.10వేలు, తాత్కాలికంగా కంపెనీ మూతపడితే నిరుద్యోగ భృతిగా మొదటి 12 నెలలు నెలసరి వేతనంలో 50%, తర్వాత 12నెలలు 25% అందిస్తాం.*

★ *ప్రశ్న: శిథిల భవనాల ఆధునీకరణ, ప్రహరీ, రోడ్ల నిర్మాణం, ఆక్రమణల తొలగింపునకు తీసుకున్న చర్యలేమిటి?*

★ **మేనేజరు:** *రూ.14లక్షలతో వైద్యకేంద్రానికి ఇటీవలే నూతన భవనం, 150 మీటర్ల మేర తారురోడ్డు నిర్మించాం. ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. తగరపువలస జాతీయరహదారి విస్తరణ తర్వాత ప్రహరీ నిర్మించే అవకాశం ఉంది. ఈఎస్ఐ స్థలాలను సర్వే చేసి మా స్థలాల్లోని బడ్డీలను, పాకలను తొలగిస్తాం.*

విద్యార్థులకు ఉపకరణాల అందజేత

పద్మనాభం, న్యూస్‌టుడే : రేవిడి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు భీమునిపట్నంకు చెందిన చెందిన టీచర్స్ హెల్ప్ సంస్థ బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకరణాలు అందజేసింది. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 250 మంది విద్యార్థులకు బ్యాగులు, టైలు, బెల్ట్‌లు, జామెట్రి బాక్సులు అందజేశారు. టీచర్స్ హెల్ప్ చేస్తున్న సేవలను గుర్తించి రేవిడి గ్రామానికి చెందిన మరగడ అప్పారావు, ఎం.వి.వి.ఎస్.రెడ్డి సోదరులు రూ.15వేలు ఆర్థిక సహాయం అందించారు. వెంకటాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం. టి.కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్స్ హెల్ప్ ప్రతినిధులు కె.ముత్యాలనాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

తగరపువలస: సంగివలస అనిట్స్ ఎన్ఎస్ఎస్ విభాగం, యూ2 కెన్ స్టూడెంట్స్ క్లబ్ సంయుక్తంగా కళాశాల ఆవరణలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. లయన్స్‌క్లబ్ రక్తనిధి వైద్యులు డాక్టర్ కె.మంజులావాణి, ఎన్‌వీఎన్ దుర్గాప్రసాదరావు పర్యవేక్షణలో విద్యార్థుల నుంచి 222 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగించాలి: అనిట్స్ కెమికల్ ఇంజినీరింగు విభాగం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయరంగంలో ఎరువుల వినియోగం అనే అంశంపై బుధవారం సదస్సు జరిగింది. సీఈఈసీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆస్ట్రేలియా డైరెక్టరు డాక్టర్ డీఎంఆర్ శేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి. ఫాస్పరస్ వాడకం తగ్గాలన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

అలరించిన సంగీత నవావధానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలికి చెందిన సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్(సా) వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి ఇక్కడ నంది పురస్కార గ్రహీత డా. మీగడ రామలింగ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత నవావధానం ఆహూతులను అలరించింది. సా సంస్థ అధ్యక్షుడు కోట మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంచాలకులుగా విశాఖ బుల్లయ్య కళాశాల సంస్కృత అధ్యాపకులు పిళ్లా వెంకటరమణమూర్తి వ్యవహరించారు. పృచ్ఛకులుగా బి.మాలతి, వి.నాగమణి, గౌరీశంకర శాస్త్రి, శాంత, సుబ్బారావు, జానకి, మరియదాసు వ్యవహరించారు. అనంతరం సా సభ్యులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.



భీమిలిలో డా.మీగడ రామలింగస్వామి సంగీత నవావధానం చేస్తున్న దృశ్యం

డిజిటల్ తరగతి సామగ్రి వితరణ

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీక్లబ్ విశాఖపట్నం ప్రతినిధులు బుధవారం పలు బోధన సామగ్రిని వితరణగా ఇచ్చారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించడంలో భాగంగా ప్రొజెక్టర్, సౌండ్ సిస్టం, డిజిటల్ తెరలను అందించారు. ఈ సందర్భంగా ఆయా వస్తు సామగ్రితో అమర్చిన డిజిటల్ తరగతి గదిని సంబంధిత క్లబ్ జిల్లా గవర్నర్ రొటీరియన్ ఎం.జగదీశ్వరరావు ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రమేష్, రోటరీక్లబ్ సహాయ గవర్నర్ ఎం.జగన్మోహన్, గ్రామపెద్దలు శంకర్రావు, సీహెచ్.గోపి, ఎండాడ యువసేన సేవాసంఘం అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, వి.వి.దేముడు, తిరుమలరావు, రమాదేవి, రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ పరిసరాల్లో భూ కుంభకోణాలపై అందిన ఫిర్యాదు మేరకు గ్రామీణ రెవిన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. మధురవాడ సర్వే సంఖ్య 304లో పలు నివాసాలున్నాయి. గతంలో ఇక్కడ ఉన్న నివాసాలు తొలగించి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించారు. వీటిపై కొందరు ఫిర్యాదు చేసినట్లు ఆర్ఐ రాంబాయి తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆమె తెలిపారు. వీఆర్వో అప్పారావు, సర్వేయర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

అడివివరం, న్యూస్‌టుడే: వర్షాలు ఇల్లు ప్రహరీ కూలిన ఘటనలో బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా అడివివరం సహకార సంఘం అధ్యక్షుడు కర్రి స్వామి రూ.5వేలు సొంత నిధులు అందజేశారు. కేజీహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించారు. విషయం మంత్రి గంటా దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

క్రీడా ప్రమాణాలు మరింత మెరుగుపడాలి

కొమ్మాది: దేశంలో క్రీడా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని చైనా యోగా మాస్టర్ వాసంశెట్టి సంతోష్‌కుమార్ (మణి) పేర్కొన్నారు. మధురవాడ శిల్పారామం (జాతర)లో ఆనంద్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవంలో మాస్టర్ మణి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. హాకీ క్రీడాకారుడు ఙ్ఞాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వర్షానికి జారిపడిన వ్యక్తి మృతి

గ్రామీణభీమిలి: కె.నగరపాలెం పంచాయతీ మంగమారిపేటలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి జారిపడి తీవ్రంగా గాయపడిన పుక్కెళ్ల తాతారావు(50) బుధవారం మృతి చెందారు. ఇతర రాష్ట్రంలో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్న ఇతను సెలవుపై రెండు వారాల క్రితం స్వగ్రామానికి వచ్చారు. రోడ్డు నుంచి తన ఇంటికి వెళ్తుండగా జోరువానకు జారిపడ్డారు. రాళ్లపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన తాతారావును కేజీహెచ్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయనకు భార్య ఎల్లయ్యమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమిలి పోలీసులు తెలిపారు.

ఇద్దరి మృతికి కారణమైన లారీడ్రైవరు అరెస్టు

తిమ్మాపురం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: ఇద్దరి మృతికి కారణమైన పెద రుషికొండకు చెందిన లారీడ్రైవరు గద్దుపల్లి అప్పారావు(42)ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కాంతం తెలిపారు. గత నెల 25వతేదీన కలెక్టరేట్ సమీపంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువును పరామర్శించి భీమిలి ఎగువపేటకు చెందిన వాసుపల్లి గాయత్రీ(20), ఈమె నాన్నమ్మ వాసుపల్లి లక్ష్మమ్మ(75), మరోముగ్గురు ఆటోలో ఇంటికి వస్తున్నారు. తొట్లకొండకు సమీపంలో వెనుక నుంచి వచ్చిన లారీ ఆటోను ఢీకొనడంతో అవివాహితురాలైన గాయత్రి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, లక్ష్మమ్మ ఈనెల 6వ తేదీన చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది.

రహదారులకు శంకుస్థాపన

తగరపువలస: ఏడోవార్డు రజకసంతపేటలో రూ.15లక్షల జీవీఎంసీ సాధారణ నిధులతో నిర్మించనున్న నాలుగు సీసీరోడ్లకు పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్, పట్టణ తెదేపా ఎస్సీసెల్ అధ్యక్షుడు రవ్వ వెంకటరావులు బుధవారం శంకుస్థాపన చేశారు. పాతికేళ్లుగా హామీలకే పరిమితమైన రోడ్ల నిర్మాణం కలను సాకారం చేసిన మంత్రి గంటా శ్రీనివాసరావుకు తెదేపా నాయకులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. చిలకా నర్సింగరావు, నరవ రామారావు, వాడ్రు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తెరపై ఈనాడు

తాతా-**జయ జానకి నాయక**
సప్తగిరి-**ఆనందోబ్రహ్మ**
గణేశ్-**నేనే రాజు నేనే మంత్రి**
దుర్గ- **వివేకం**
(మధురవాడ)

భీమిలి

కబడ్డీ పోటీలు

భీమునిపట్నం: జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరఫున భీమిలి వుడా మినీ స్టేడియంలో రెండు రోజులపాటు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పీ బి.సన్యాసినాయుడు విజేతలకు బహుమతులు అందించారు. భీమిలి ఎస్.ఐ. కె.శ్రీను, మేజిక్ బస్ సభ్యులు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

'రోజా మృతిపై న్యాయ విచారణ జరిపించాలి'

జగదాంబకూడలి: పద్మనాభం మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన రోజా(20) మృతిపై న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకురాలు ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన పెద్దలు, కుటుంబీకులు, తల్లిదండ్రులు తమ గోడను వెలిబుచ్చుకున్నారు. గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఆమె బావిలో శవమై కనిపించిందని, ఈ కేసులో నిందితుడిని తప్పించేందుకు పోలీస్, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



స్పందించారు.. పరిష్కరించారు..

న్యూస్‌టుడే, కొమ్మాది

మధురవాడ కూడలిలో మార్కెట్‌కు వెళ్లే రహదారిలో కాలువపై పలకలు విరిగి ప్రమాదకరంగా ఉండడంతో రాత్రిళ్లు పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై 'ఈనాడు' వాట్సాప్ సమస్యల్లో ఈనెల 10వ తేదీన ప్రచురించడంతో జీవీఎంసీ ఏఈ శ్రీధర్ స్పందించారు. పలకలు సరిచేసి ప్రమాదం జరగకుండా చుట్టూ రక్షణ చర్యలు చేపట్టారు.



నాడు ప్రమాదకరంగా..



నేడు రక్షణ చర్యలు చేపట్టాక..

★ జీవీఎంసీ 5వార్డు పరిధి మారికవలస నుంచి ఐటీసెజ్‌కు వెళ్లే దారిలో జెఎన్ఎన్‌యూఆర్ఎం గృహసముదాయం (బిఎస్ఎన్‌కాలనీ)లోని కాలువల్లో పూడిక తీయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈనెల 27వ తేదీన 'ఈనాడు' వాట్సాప్ సమస్యల్లో ప్రచురించగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు కాలువల్లో పూడికలు తీయించి శుభ్రత చర్యలు చేపట్టారు.



★ జాతీయ రహదారికి ఇరువైపులా వేసిన మొక్కలు పెరిగి వాహనదారులకు ఆటంకంగా ఉన్న కొమ్మలు తొలగించారు. వాటిని అక్కడే వదిలేసిన వైనంపై ఈనెల 27వ తేదీన 'ఈనాడు' వాట్సాప్ సమస్యల్లో ప్రచురించగా జీవీఎంసీ సిబ్బంది వాటిని అక్కడి నుంచి తరలించి శుభ్రత చర్యలు చేపట్టారు.



అన్నసమారాధన ప్రారంభిస్తున్న కమాండెంట్ చక్రధర్‌రావు తదితరులు

అన్నదానాలు, దీపారాధనలు

కొమ్మాది: బక్కన్నపాలెం ఉన్న ఏపీఎస్పీ 16వ బెటాలియన్‌లో వినాయక ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఏపీఎస్పీ డీఐజీ కె.సూర్యచంద్, 16వ బెటాలియన్ కమాండెంట్ ఎం.చక్రధర్‌రావు, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ డేవిడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సహాయ కమాండెంట్ అమృతరావు, బక్కన్నపాలెం గ్రామపెద్దలు, బెటాలియన్ ఓసీ డి.దామోదర్‌రావు, పీఎంపాలెం సీఐ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నిమజ్జనం చేశారు.


★ కొమ్మాది చైతన్య, శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా ప్రాంగణంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా లడ్డు వేలం వేయగా రూ.10116లకు సంస్థ టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది దక్కించుకున్నారు.

గ్రామీణభీమిలి: అన్నవరంలో వినాయకచవితి సందర్భంగా మాజీ ఎమ్పీటీసీ సభ్యులు మైలపల్లి లక్ష్మణరావు దంపతుల ఆర్థికసాయంతో బుధవారం సుమారు 3వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. జడ్పీటీసీసభ్యులు సరగడ అప్పారావు, సర్పంచి మైలపల్లి దుర్గమ్మ, ఎమ్పీటీసీసభ్యులు మైలపల్లి రామస్వామి తదితరులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాపులుప్పాడ పంచాయతీ పాతపరదేశిపాలెం కాలనీలో తెదేపా నాయకులు దేవాడ అప్పలకొండ, బుజ్జిల ఆర్థికసాయంతో సుమారు 4వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

తగరపువలస: తగరపువలస పదోవార్డు సత్యనారాయణపేటలో స్టార్‌బాయ్స్ ఆధ్వర్యంలో 2వేల మందికి బుధవారం అన్నదానం చేశారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు కొప్పల రమేశ్, మాజీ కౌన్సిలరు బడిగంటి నీలకంఠం, వార్డుల తెదేపా అధ్యక్షుడు మాదాబత్తుల వెంకటత్రినాధ్, గిడుతూరి చలపతి ప్రారంభించారు.

మధురవాడ: మధురవాడ కూడలి వద్ద ఆదిత్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని భారీ ఊరేగింపుతో నిమజ్జనం చేశారు. పోతిన సాంబశివరావు, ఎల్.ఎస్.నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చంద్రంపాలెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద దీపారాధన నిర్వహించారు. పోతినవరం, పిళ్లా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లిలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎగువ బీసీ కాలనీలోని మహిళలంతా కలిసి ప్రత్యేకంగా అలంకరించిన గణేష్ మండపం వద్ద భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించారు. వినాయకుని రూపంలో వెలిగించిన దీపాల క్రమం అందరినీ ఆకట్టుకుంది.




విద్యార్థులకు అవగాహన

ఆనందపురం: ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధి కల్పనా విభాగం ఆధ్వర్యంలో కెరీర్ లక్ష్యాలు వాటి సాధన అన్న అంశంపై బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సెల్ గ్లోబల్ సొల్యూషన్స్ కంపెనీ హెచ్ఆర్ మేనేజరు స్వరూప్ కిషన్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఐటీ రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. కళాశాల కార్యదర్శి ఎన్.ప్రసాదరాజు, ప్రధానాచార్యుడు బీవీ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.









CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Get Too High Regular Monthly Profit Join us set own/ JV BIZ 90% Finance Rush for Meeting 9538397689

REAL ESTATE

FLAT FOR SALE

VZMలో 2& 3 BHK Flats For Sale at Vuda Colony, Near Bangaramma Temple, Work in Progress 100% Vastu, Loan Facilities, Cont: 9959469405.

P.M.పాలెం, మెయిన్‌రోడ్‌కి ఆనుకొని 1320 Sft (E/F) 3 BHK & VZM. MVGR కాలేజ్ వద్ద మెయిన్‌రోడ్‌కి ఆనుకొని 330, 600, 1000 చ॥గజాలు అమ్మకమునకు కలవు. 9494011116.

AUTOMOTIVE

Car Spares at scrap cost *Fiat *Ambassador *Maruti *Sumo. *New stock. Interested may contact: Mobile No: 9849116444.

VEHICLES FOR SALE

Auction / Sale AP 31 DG 7991, Maestro 2016 Pulsor 2015, AP 31 DM 2751, Alfa 2015, AP 31 TG 1621, FZS 2016 AP 31 WRT 0353 APE 2015, AP 31 TG 3839. Cont: 9885535522.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥ ✆ 8297857211.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంటి వద్ద ఉండి పేపర్ ప్లేట్స్, టీకప్స్, అగర్‌బత్తిలు తయారుచేయుటకు మెషిన్లు కలవు. బై బ్యాక్ అగ్రిమెంట్ కలదు. శ్రీ విజయసాయి కుటీర పరిశ్రమ. ✆ 7993759171.

CCTV

HD Water Proof CC Cameras very Low Prices Video Door Phones Fire Safety Systems for More details. ✆ 9110353541.

EDUCATION

3 నెలల్లో 10th, Inter, Degree, PG, Diploma, B.Tech, B.Pharmacy, Ph.D, B.Ed, MBA, MCA, Hotel Management C-Cube, Vizag. ✆ 9573911146.

Bharathiar University MBA, MCA, M.Sc (CS&IT) M.A, M.Com, M.Sc (All Sub), Ph.D, M.Phil, B.Tech, M.Tech, LLB, Diploma, ITI, B.A, B.Com., BBA, BCA, B.Sc (CS&IT) BLisc, MLisc, CLisc, 10th, Inter. NOBLE Institute of Education, Dwaraka Nagar, Vizag-16. Ph: 0891-2543786, 80083 03655

B.Ed. & D.Ed. Management Seats available. Haragopal Educational Society. Rly., New Colony, VSP. Ph: 0891-2563473, 9246628473.

JOB TRAINING

ఉచిత కంప్యూటర్ శిక్షణ నిరుద్యోగ యువతీ యువకులకు Animation (Modeller) & డాటాఎంట్రీల్లో శిక్షణిచ్చి ఉపాధి కల్పించబడును. ✆ 77028 77622, 97046 63975.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747.

PILES

మూలవ్యాధి భగందరము ఫిషర్ (స్పెషలిస్ట్) రోగము ఎంత పాతదైనా గ్యారంటీ నివారణ Dr. ప్రేమ్‌కుమార్, B.Sc, BAMS, Dr. దీప్తి, Dip. సింగ్‌హోటల్ జం॥ వైజాగ్, న్యూగాజువాక, BC రోడ్. ✆ 98660 70593, 88853 69726.

HOME NEEDS

PEST CONTROL

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Heavy Duty Corrugation Box Making Machinery Complet Line @ Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

MARRIAGE SERVICES

Brahmin Marriage Bureau. Contact Smt. J. Nirmala Plot 31 AU Sector XI MVP Colony. Ph: 08912530133, 9393109428.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్ర॥ 96188 53326.

PEOPLE CARE

OLD AGE HOME

వృద్ధాప్యం పక్షవాతం సైకో మంచాన ఉన్నవారికి 24గం॥ ఆయా మెడికల్ నర్సింగ్ ఫిజియోథెరపీ మీఇంటివద్ద/ మీ ఈస్ట్‌పాయింట్‌కాలని భవానీ ఓల్డేజ్ హోమ్‌లో ✆ 8885258684

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355/ 9951803355.

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ల పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆశ్రమసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. ✆ 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

Mini Gated Community @ Madhurawada 1400 SFt 5th floor W/F 3BHK semi furnished ready to occupy (www.srisanthi.com) Contact: 8886444000.

New Car + New Flat = 25Laks in Home Loan Mela @Kanithi Road, Gajuwaka, 100% Bank Loan. Contact: 9703400018.

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

2075 Sft. Dlx 3 B/R N/F 2 Cars Prkg. 9 yrs. old Madurawada Nr. Highway 47L, 1165 Sft. Dlx. 2 B/R 4 yrs. old W/F Bakkannapalem 26L 5th Flr. ✆ 9246665299.

HOUSE FOR SALE

అనకాపల్లి ఆనందిని హోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి Cont: 9502839924, 9848039898.

PLOT FOR SALE

VUDA Plots- Bhogapuram International Airport at 4 KM 40 Acres Gated Community Layout * Anandapuram 4 KM ✆ 98667 20716/ 96666 96930.

వెంటనే గృహ నిర్మాణానికి అనువైన ఉడా Plots NH-43 ఫేసింగ్ 5th బెటాలియన్ దగ్గర (చింతవలస విజయనగరం) చ॥గ॥ 13000/- 14,000/- స్పాట్ రిజి. ✆ 99480 62748.

తగరపువలస NH-43 హైవేరోడ్డు లెండి కాలేజ్ దగ్గరలో LP No: 18/2016 ఉడా అప్రూవల్ లేఅవుట్ ప్లాట్లు అమ్మకం. చ॥గ॥ 8,500/- ✆ 8328487860, 7386035164.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.,
And Gated Community
Near Educational Universities
Bank Loan, 15 years Instalments
VENU GOPAL, Director (Marketing)
Terracon Projects
7995106813

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 Years Instalments
Near **SIMHACHALAM**
AND Main Road
ATCHUTAPURAM
7995881655

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్ సదుపాయం. 9908193607.

సబ్బవరంలో యూనివర్సిటీలకు ఆనుకుని డైరెక్ట్ రిజిస్ట్రేషన్ & ఇన్‌స్టాల్‌మెంట్‌పై ప్లాట్లు కలవు. తక్షణ బుకింగ్ కొరకు సంప్ర॥ 7386006676, 9912263344.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ ✆ 9246667272, 9246267272.

విశాఖపరిధిలో 50 వేలు చ॥గ॥ DTCP ప్లాట్స్ బల్కుగా/ బ్లాక్‌వైజ్‌గా గాని తీసుకొని మార్కెటింగ్ చేసుకొనుటకు అవగాహన కల్గిన ఏజెంట్లు కావలెను. ✆ 81215 32500.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్చుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం: 9652305133.

స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ నుండి 1 కి॥మీ॥ దేశపాత్రునిపాలెంలో, మెయిన్ రోడ్ నుండి 2వ బిట్ 912 చ॥గ॥ స్థలం ఇన్వెస్ట్‌మెంట్ కొరకు అనుకూలమైనది. ✆ 8309108392 / 9963632244.

LEASE

Lease 16200 SFt for Warehouses Packaging Unit/ C & F Logistics Companies Processing Centers Autonagar, Gajuwaka. Cell: 91339 44583.

REPAIRS

శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఓవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

దిలీప్ 9849404847 మీ TV రిపేరా? మీ ఇంటివద్దనే రిపేరు Ex. Enggచే అన్ని కంపెనీల TV, LED, LCD, A.C వాషింగ్‌మెషిన్స్, ఫ్రిజ్ 1 గం॥ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs. వారంటీ చార్జి 49/-.

మీ కలర్ TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఓవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిజ్స్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్. ✆ 9640625140.

TO-LET

2 Bedroom Flat 1000 & 1200 SFt N/F Fully Furnished with Hitachi A/C 5 Star Accommodation at Seethammadhara. ✆ 98481 94304.

అనకాపల్లి ఉషాప్రైమ్ హాస్పటల్ ఎదుట బొడ్డేడ కమర్షియల్ కాంప్లెక్స్ "(35 x 100)" (మీకు నచ్చినట్లు కట్టి) అద్దెకు ఇవ్వబడును. Cont: 9848286645.

COMMERCIAL

Shop Size in 10'.00 x 20'.00 available for Rent in Balayasastry Layout D.No. 49-54-1/4, Near Ragavendra Hospital. 9700424263.

Tolet: 1000, 200, 150 SFt Fully Furnished Office Cabins Avl. At Dwarakanagar, Near Big Bazaar, VSP. ✆ 95505 04797/ 92466 78717.

SECONDS SALE

హోటల్‌కు సంబంధించిన పార్శిల్ కౌంటర్, మైక్రోఓవెన్, బిల్లింగ్ మిషన్, 4 బర్నర్, సింగిల్ బర్నర్ స్టవ్‌లు అమ్మకమునకు కలవు. Ph: 9383445566.

JOBS

Wanted Office Assistants (F) 2 yrs. Exp. English must with Computer knowledge. Age 20-35 Sal: 8-12K, Neo Weigh Tech Pvt. Ltd., B.S. Layout, Ph: 6520110, 2537541, 9290000119, Walk in upto 2nd September.

Need Computer Hardware Engineer in GPS IT Solutions Pvt. Ltd. Interested 2 Yrs. Exp. Sal: 7000/- to 12000/-. ✆ 7416662525, 8985184511.

Physics, English Teachers for VIII-X Little Garden E.M. School Townkotha Road, ✆ 9848697336, 9676363657.

Req. Fresher/ Exp. Candidates for Non Voice BPO Process Qlf: Any Degree walk in 31st, 1st, 2nd @ Aresol ✆ 9347826131, 7207456656.

Wanted Senior Engineer for Odisha State. Bridge & Building works. Drivers for Vizag: 9000002485, rrinfratech@gmail.com

Urgent Req. Accountants, System Operators, Sales Girls, Firemans, Dot Net Freshers, Q: 10th/ Inter/ Deg/ PG ✆ 9290527180, 9603868850.

Wanted Exp. Female Telecallers for Airtel Post Paid Channel at Venkojipalem. Sal: 6000 + Inc. 9908679668 / 8555883731.

Required good Cooking Masters should be able to cook all varieties of food, salary upto 12,500/- to 13,500/- per month. Interested may contact: 0891-6463583/ 9618724843/ 9866341935.

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Medical Transcription Medlines provides Training cum immediate Job Placement for a reputed MTSO. ✆ 8106224343, 0891-6646606.

Wanted Female Assistant @ Gajuwaka, RTC Complex, NAD, Sriharipuram & Kurmannapalem areas. Ph: 9247898264.

Wanted Administrative & Marketing Staff for an ISO Certified Company. M/F No Age Limit. Contact: ✆ 9908714272.

Wanted Male Marketing Executive. Qlf: +2 (Computer knowledge). Add Opp. Vijaya Bank Akkayyapalem. ✆ 9676996438.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్‌వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ఉద్యోగావకాశము: మా సంస్థ 30 సం॥లు పూర్తి చేసుకొన్న శుభతరుణంలో చిరుద్యోగులు/ ఉద్యోగులు/ పదవీ విరమణ చేసిన & గృహిణులకు మీ యొక్క అర్హతలనుబట్టి ఉద్యోగం కల్పించబడును. ఇంటర్వ్యూ సమయంలో (ఈరోజు & రేపు) జీతము కంపెనీ నిబంధనలు ప్రకారము నిర్ణయించబడును. ✆ RK. 96768 11666.

HYD 5 Star Hotels లో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 7036016128.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన Postal, LIC, గవర్నమెంట్ రిటైర్డ్ పర్సన్స్, డిగ్రీ చేసిన గృహిణులు కావలెను. ఆకర్షణీయమైన జీతం / కమీషన్ ఇవ్వబడును. 8096189189, 9704953177.

విశాఖలో ప్రముఖ కంపెనీ కొరకు ఫ్రంట్ ఆఫీస్, ఆఫీస్ బాయ్స్, డెలివరీ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. 7660043273.

అనుదీప్ ఫౌండేషన్ వారు గోపాలపట్నంలో 2000/- లకే Computer Hardware, Networking, M.S.Office, Spoken English & Life Skillsలలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును. Cont: 7995554315.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్‌ట్రెడర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీ: 17వేలు+OT, రూం+భోజనం ఫ్రీ. Q: 5th- ఏదైనా డిగ్రీ. Ph: 7097123055, 7097422984.

విశాఖ సిటీ+ జిల్లాలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 9640523050.

10th, ఇంటర్, ITI పోస్టు-84, M/F, డిగ్రీ, డిప్లమో ఆపైన పోస్టు-32, M/F, నో-ఫీజు, రూమ్ ఫ్రీ, జీతం+కెరియర్ పర్మినెంట్ (or) టెంపరరీ, వయస్సు-26 లోపు. ✆ 7036121281.

మీజిల్లాలోని కంపెనీలలో Job చేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావలెను. జీతం 17 వేలు, OT కలదు. బోనస్ 2 వేలు. రూము+ భోజనం ఫ్రీ. 9618961130, 8125188478.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ఇంటివద్దనే ఉంటూ సెల్ ద్వారా పార్ట్/ఫుల్‌టైమ్ పనిచేస్తూ నెలకు 20 వేలు పైబడి సంపాదించుకునే అవకాశం. గృహిణులకు, నిరుద్యోగులకు # 9248182198, 7993312859.

Airtel పోస్టుపెయిడ్ కోసం పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను అర్హత: ఇంటర్ & Above మంచి జీతం+ ఇన్సెంటివ్, రైల్వే న్యూ కాలనీ ✆ 8978832668, 8688123489.

SBI Lifeలో Insurance Advisors గా పనిచేయుటకు 30 సం॥ నిండిన స్త్రీ/ పు॥ నుండి మీకు అనుకూలమైన సమయంలో దీర్ఘకాలం పాటు అదనపు సంపాదన కొరకు వెంటనే సంప్రదించండి. ✆ 93484 57821.

మా సంస్థకు వైజాగ్, అనకాపల్లిలో బ్రాంచి మేనేజర్స్ కావలెను. జీ.30 వేలు, స్త్రీ/పు. అ: డిగ్రీ. PF,ESI కలదు. ఇం: 31, 1, 2. Cont: 95731 74720.

వైజాగ్ & చెన్నై MNC మ్యానుఫ్యాక్చరింగ్ & ఆటోమొబైల్ కం॥లలో పనిచేయుటకు బి.టెక్., డిప్లమో (మెక్, EEE, ECE, సివిల్) చేసినవారు బ్యాంక్‌లలో చేయుటకు ఏదైనా డిగ్రీ, ఇంటర్, 10th చేసినవారు (M/F) కావలెను. Sal: 15-25 K ✆ 8977562626, 7842306666.

మర్రిపాలెం ఆఫీసులో పనిచేయుటకు MBA H.R (F) కంప్యూటర్, గుడ్ ఇంగ్లీషు, రిసెప్షనిస్ట్ (F), ఫీల్డ్ ఆఫీసర్స్ (M), విత్ టూ వీలర్ వారు కావలెను. ✆ 7036613555.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

కంప్లీట్ సెల్‌ఫోన్ రిపేరింగ్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (M/F) అయిన వెంటనే, మా ద్వారా ఖచ్చితమైన జాబ్ (or) ఇంటి వద్ద నుంచే నెలకు 20-30 వేలు సంపాదన. AAPT ✆ 7661919418.

గాజువాక, కణితిరోడ్‌లో ఆఫీస్ నందు పనిచేయుటకు Good Looking & 2 సం॥లు కంప్యూటర్ అనుభవం గల Female రిసెప్షనిస్ట్ కావలెను. 7675018913.

లేడీ పర్సనల్ మేనేజర్ ప్రముఖ ఫైనాన్స్ ఆఫీసులో పనిచేయుటకు అర్జంటుగా కావలెను. అర్హత: డిగ్రీ. వయస్సు: 30 సం॥లు పైబడినవారు. మంచి జీతం + ఇతర అలవెన్సులు కలవు. వైజాగ్. 7075575555.

మా ఆఫీసునందు పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. ✆ 7386100033, 7386100022.

అర్జెంటుగా కావలెను. MNC సాఫ్ట్‌వేర్ కం॥లలో పనిచేయుటకు డేటా ఎంట్రీసు, కంప్యూటర్ ఆపరేటర్స్, 10th to డిగ్రీ. జీ॥ 10,000 to 30,000. ✆ 7036139196, 8885494861.

విశాఖలో ప్రముఖ కం॥లో పనిచేయుటకు హెల్పర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఆపైన రూం+ భో॥ ఫ్రీ Q: 5th ఆపైన ✆ 9133730641.

ఇంగ్లీష్, తెలుగు కాల్‌సెంటర్లలో పనిచేయుటకు 10th to డిగ్రీ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్. జీ॥ 10,000 to 25,000. ✆ 8885494368 / 7680845674.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన కుక్స్ (వంటవారు) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ భోజనం కలదు. ✆ 7396359993, 9849055770.

టిఫిన్ పార్లర్ నందు పనిచేయుటకు Female క్యాషియర్స్ కావలెను & అనుభవం కలిగిన దోశ మాస్టర్స్ కావలెను ✆ 9652458922 ఇసుకతోట. 7799834704.

సెక్యూరిటి కంపెనీకి సెక్యూరిటి గార్డ్స్ కావలెను P.F., ESI ఇన్సూరెన్స్ సదుపాయం కలదు డ్యూటీ 12గం॥ దువ్వాడ వారికి ప్రాధాన్యత ✆ 9951478402, 8367666918.

ఇంట్లో వుండి పిల్లలను చూసుకొనుటకు కేర్‌టేకర్ కావలెను. కుమార్ బి.వి.కె. కాలేజి దగ్గర, ద్వారకానగర్, 5వ లైన్, వైజాగ్. సం॥ 9348802456.

Continued on Page No 7

ప్రయాణికుల మనసు గెలిచేలా...

(మొదటి పేజీ తరువాయి) చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాల మెరుగు కోసం శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను 'ఈనాడు'కు వివరించారు. ఆ 'ముఖాముఖి' వివరాలివి..

✦ **ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టు ఆర్టీసీ సేవలందించడం లేదు.. కాలం చెల్లిన బస్సులతోనే నెట్టుకొస్తున్నారన్న అంశంపై...**

★ ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకే ప్రాధాన్యం ఇస్తాం. కాలం చెల్లిన బస్సులను తుక్కుకు పంపిస్తున్నాం. వాటి స్థానంలో కొత్తవి విడతల వారీగా వస్తున్నాయి. కింది భాగం తుప్పు పట్టి, అద్దాలు, సీట్లు పాడయిన బస్సులను పునర్నిర్మిస్తున్నాం. 100 పాత బస్సుల బాడీలు మారుస్తున్నాం. ఒక్కో బస్సుకు రూ. 70 వేల వరకు వెచ్చించి రీ బిల్డింగు పనులు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు ఇంజిన్ పరికరాలు అవసరమైన సామగ్రి మారుస్తున్నాం. ఫ్లోరు, సీట్లు, టాప్.. రంగు అన్నీ మార్చి ప్రయాణికులకు కొత్త అనుభూతిని కల్పిస్తాం. అవసరాలకు తగ్గట్టుగా బస్సుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకుంటున్నాం. కొన్ని ప్రాంతాల్లో అదనపు ట్రిప్పులు నడుపుతున్నాం. ప్రాంతాల అవసరాలను బట్టి బస్సుల సంఖ్య పెంచే ప్రతిపాదన ఉంది.

✦ **బస్టాండుల్లో ప్రయాణికుల అవసరాలకు తగ్గ సౌకర్యాల మెరుగుకు తీసుకుంటున్న చర్యలపై...**

★ ఇప్పటికే ఆర్టీసీ కాంప్లెక్సులను ఆధునికీకరించాం. ద్వారకా బస్టాండులో యూవీ ప్లాంటు ద్వారా తాగునీరిస్తున్నాం. దాతల సహకారంతో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయనున్నాం. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద హెచ్‌పీసీఎల్ సౌజన్యంతో రూ. 65 లక్షలతో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మౌలిక వసతులు కల్పించబోతున్నాం. దెబ్బతిన్న ప్లాట్‌ఫాంల మరమ్మతులు చేయించి మరుగుదొడ్లు నిర్మిస్తాం. ఆర్టీసీ మన అందరి బస్సు అనే నినాదంతోనే దాతల సహకారం కోరుతున్నాం.

✦ **సాధారణ, మెట్రో సర్వీసుల్లో ప్రవేశపెట్టిన రూ. 5 టిక్కెట్టు ధర ఫలితంపై...**

★ ప్రైవేటు వాహనాల తాకిడి నుంచి ప్రయాణికులను ఆర్టీసీ వైపు మళ్లించేందుకే 600 ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో కనీస ఛార్జి రూ. 5గా నిర్ణయించాం. ఆగస్టు 6 నుంచి 20 వరకు 17 వేల టిక్కెట్లు అదనంగా అమ్ముడుపోయాయి.. ఈ ప్రయోగంతో అదనపు ప్రయాణికులను ఆకర్షించగలిగాం.

✦ **దూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు అలసిపోకుండా.. ప్రమాదాలకు ఆస్కారం కలగకుండా తీసుకుంటున్న చర్యలపై...**

★ దూరప్రాంత సర్వీసులకు వెళ్లే డ్రైవర్లు నిద్ర ఆపుకోలేక కాఫీ, టీల కోసం రహదారి పక్కన వాహనాలను నిలుపుతుండేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి లేకుండా బస్సుల్లోనే ఫ్లాస్కులు అందుబాటులో ఉంచుతున్నాం. ఒక దానిలో టీ లేదా కాఫీ, మరో దానిలో ముఖం కడుక్కోడానికి చల్లని నీళ్లు ఉంచుతున్నాం. బెంగళూరు, చెన్నై, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ, శ్రీశైలం, కడప, కర్నూలు, పొద్దుటూరు, భీమవరం, అమలాపురం, నర్సాపురం తదితర దూర ప్రాంత సర్వీసుల్లో ఈ సౌకర్యం కల్పిస్తున్నాం. ఫ్లాస్కులు ఖాళీ అయితే రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి తదితర బస్‌స్టేషన్లలో వీటిని నింపే వెసులుబాటు కల్పించారు. అన్ని కాంప్లెక్సుల్లోనూ కంట్రోలర్.. డ్రైవర్ల వద్దకొచ్చి సమస్యలు తెలుసుకోవాలని.. వారిని ఉత్సాహ పరిచేలా మాట్లాడాలనే ఆదేశాలు శాఖాపరంగా ఉన్నాయి. డ్రైవర్ల విశ్రాంతి గదుల్లోనూ సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం.

✦ **జిల్లాలో భూ అక్రమాలు బయటపడుతున్న నేపథ్యంలో ఆర్టీసీ భూముల పరిరక్షణపై..**

★ ఆర్టీసీ పరిధిలోని ఖాళీ స్థలాల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భూముల సర్వే చేపట్టాం. డ్రోన్ల సాయంతో మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేశాం. ఆక్రమణలకు ఆస్కారం ఇవ్వడంలేదు. పద్మనాభం వద్ద ఆర్టీసీ స్థలంలో దుకాణాలు పెట్టి వ్యాపారం చేస్తున్నవారిని హెచ్చరించి తొలగించాం. అనకాపల్లి ఆర్టీసీ స్థలం కబ్జా చేసిన వారిపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాం. ఖాళీ స్థలాలను అభివృద్ధి చేసి ఆదాయం వచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఎలమంచిలి, వడ్డాది మాడుగుల, చింతపల్లిలోని ఆర్టీసీ ఖాళీ స్థలాల్లో మినీ థియేటర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచాం. బస్సు కోసం నిరీక్షించేవారితోపాటు.. ఇతర ప్రాంతాల నుంచి నేరుగా బస్సులో వచ్చి కాంప్లెక్స్‌లోనే సినిమా చూసి మళ్లీ బస్సెక్కి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. విజయవాడ తరహాలో ఈ సినిమా హాళ్లుంటాయి.





రుణ సదుపాయానికి వెసులుబాటు



వివరాలు వెల్లడిస్తున్న ఆశ్లేషాచారి

గాజువాక, న్యూస్‌టుడే: బీసీ కార్పొరేషన్ ద్వారా విశ్వబ్రాహ్మణులు రుణ సదుపాయం పొందడానికి ప్రభుత్వం వీలు కల్పిస్తూ జీవో నెంబరు-18 ద్వారా పలు మార్పులు తీసుకువచ్చిందని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నాగులకొండ ఆశ్లేషాచారి తెలిపారు. బుధవారం ఆయన సంఘ సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇంత వరకు 15 మంది కలిసి ఒక సొసైటీగా ఏర్పడితే రుణాలు ఇచ్చేవారని, ఈ జీవో వల్ల ముగ్గురు, అయిదుగురు సొసైటీగా ఏర్పడితే సరిపోతుందన్నారు. వీరికి రూ.3లక్షలు బీసీ కార్పొరేషన్ ద్వారా, మరో రూ.3 లక్షలు బ్యాంకు ద్వారా రుణాలు లభిస్తాయన్నారు. తమ సంఘం చేసిన సూచనను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఈ వెసులుబాటు కల్పించారని పేర్కొన్నారు.

నీకిన్ని... నాకిన్ని!

(మొదటి పేజీ తరువాయి) అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. ✦ కూర్మన్నపాలెం శివారు మంగళపాలెంలో జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కింద 1088 ఇళ్లు నిర్మిస్తే అందులో ఉన్నది 180 మందికి మించి లేరు. ఇక్కడ జీవీఎంసీ సిబ్బంది ప్రమేయంతో కనీసం 200 ఇళ్లు చేతులు మారినట్లు తెలుస్తోంది. అర్హులైన లబ్ధిదారులకు 2015-16లోనే ఇళ్లు కేటాయించినా వారు స్వాధీనం చేసుకోకపోవడంతో దళారులకు కలిసి వచ్చింది.

✦ లంకెలపాలెం శివారు మంత్రిపాలెంలోనూ 560 నెహ్రూ గృహాలకుగాను దళారులు చక్రం తిప్పి 150 దాకా ఇళ్ల లబ్ధిదారుల పేర్లను మార్చేసినట్లు తేలింది. జోన్-5 యూసీడీ విభాగంలో కొందరు ఫెడరేషన్ ఫెసిలిటేటర్లు (ప్రస్తుతం వీరు వేరే జోన్లకు బదిలీ అయ్యారు) సహాయపడ్డారు.

✦ మదీనాబాగ్ వ్యవహారంలో అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టేసి వీరి స్థానే బినామీలతో జీవీఎంసీ పేరుతో రూ. 20,300 డీడీ తీయించి అక్కడి నుంచి నకిలీ పత్రాలు సృష్టించి కథ నడిపారు.

ఇళ్లు ఇలా పంచుకున్నారు..

మదీనాబాగ్‌లో 363 ఇళ్ల కేటాయింపులో 13 మంది చక్రం తిప్పారు. ఇన్ని ఇళ్లు బినామీలకు కట్టబెట్టడంలో వడ్లపూడిలోని నెట్ సెంటర్ నిర్వాహకురాలు సుహాసిని హస్తం ఎక్కువగా ఉందని పోలీసులు విచారణలో తేల్చారు. ఈ కేసులో ఎ.3 నిందితురాలిగా ఆమెను చేర్చినా పరారీలో ఉండడంతో దువ్వాడ పోలీసులు వేట మొదలు పెట్టారు. కలర్ జెరాక్సులు తీయించడం, పేర్లు మార్చడంలో ఈమె పాత్ర ఎక్కువ ఉన్నట్లు స్పష్టం చేస్తున్నారు. జోన-5 ఏపీడీగా పనిచేసిన ఉమామహేశ్వరి బినామీలకు పూర్తి అండదండలు అందించినట్లు పోలీసులు తెలిపారు. పదవీవిరమణ చేసిన ఈమె కోసం ఆరా తీస్తే అమెరికాలో ఉన్నట్లు తెలియడంతో వెనక్కి తగ్గారు.

విద్యుత్తు సిబ్బంది మెడకు ఉచ్చు..



జె.రామ్మోహన్‌రావు, సౌత్ ఏసీపీ

363 మంది బినామీ లబ్ధిదారులకు పెదగంట్యాడ ఉప కేంద్రం ద్వారా మీటర్లు ఇవ్వడం వెనుక సొమ్ములు చేతులు మారినట్లు పోలీసుల విచారణలో తేలింది. కొందరు సిబ్బందిని స్టేషన్‌కు పిలిచి పోలీసులు విచారించారు. తమకు అందిన ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ఇళ్ల మీటర్లు ఇచ్చామని, అవి చెల్లవంటే రద్దు చేసే అధికారం తమకుందని విద్యుత్తు అధికారులు వివరణ ఇస్తున్నారు. మీటర్లు ఇచ్చేటపుడు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకూ సిబ్బంది గుంజేసినట్లు పోలీసులకు దళారులు సమాచారం ఇచ్చారని తెలుస్తోంది. సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్నవారందరినీ దశల వారీగా అరెస్టు చేస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని ఏసీపీ రామోహ్మనరావు చెప్పారు.







ప్రజల ముంగిటికి... ప్రకృతి సొబగులు

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విస్తృత ప్రచారం

కీలక మార్గాల్లో భారీ హోర్డింగుల ఏర్పాటుకు సన్నాహాలు



విశాఖ పర్యాటక ప్రాంతాలతో సిద్ధంచేసిన హోర్డింగుల నమూనాలు





ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు..

ఆకట్టుకునే శిలా తోరణాలు..

అబ్బుర పరిచే జలపాతాలు..

మదినిదోచే ముగ్ధమనోహర దృశ్యాలు..

విశాఖ పర్యాటక ముఖచిత్రమిది...

అందుకే దేశవిదేశీ పర్యాటకులకు విశాఖ ఓ అందమైన కల. ఇక్కడికి వచ్చేందుకు... నాలుగురోజుల పాటు మనసారా సేదతీరేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. దీంతో మహా నగరానికి వస్తోన్న పర్యాటకుల సంఖ్య గత కొన్నేళ్లుగా పెరుగుతూనే ఉంది.. పర్యాటకానికి మంచి ఊపు ఇచ్చే కార్తీక మాసం.. దానికి తోడు శీతాకాలం దగ్గర పడుతుండడంతో జిల్లాలో పర్యాటకుల సంఖ్య ఈ ఏడాది భారీగా పెరిగే అవకాశాలున్నాయి.. ఈ క్రమంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై విస్తృత ప్రచారంతోపాటు.. ఆయా ప్రాంతాలను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దే పనిలో పర్యాటక శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

ఈనాడు, విశాఖపట్నం

విశాఖ జిల్లాలోని సుదీర్ఘ సాగర తీరంలో పర్యాటక ప్రియులను ఆకట్టుకునే రీతిలో హంగులు కల్పిస్తున్నారు. కైలాసగిరి, కంబాల కొండలను హిల్ స్టేషన్లుగా.. సాహస క్రీడలకు అనువైనదిగా ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేస్తోంది. రుషికొండ బీచ్‌లో రిసార్ట్స్‌తో పాటు మన్యంలో, మైదానంలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ఈ ఏడాది భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ చర్యలకు పర్యాటక శాఖతోపాటు వుడా, జీవీఎంసీలు ఆర్థిక ఊతం ఇస్తున్నాయి.

ఆకట్టుకునే హోర్డింగులు..

మంగమారిపేట, రుషికొండ, ఆర్‌కే బీచ్‌లలోని వాటర్ స్పోర్ట్స్.. ఆర్‌కే బీచ్, రుషికొండ, భీమిలి, యారాడ బీచ్‌లలో ఎడ్వంచర్ స్పోర్ట్స్.. అనంతగిరి, అరకు, టైడాలలోని ఎకో రిసార్ట్స్.. కొండకర్ల ఆవ, తేలినీలాపురం, తేలుకుంచిలలో విదేశీ విహంగాల విడిది కేంద్రాలు.. తొట్ల కొండ, బావికొండ, పావురాల కొండ, బొజ్జన్నకొండలలోని బౌద్ధ ఆరామాలు.. అరకు, అనంతగిరి, టైడా, లంబసింగిలలోని ప్రకృతి అందాలు.. ఇలా భిన్న ప్రాంతాలలోని ఆకట్టుకునే చిత్రాలతో భారీ హోర్డింగులను పర్యాటక శాఖ సిద్ధం చేస్తోంది. 30/15 అడుగుల నిడివిన ఈ హోర్డింగులను రుషికొండ, జూపార్కు, తొట్లకొండ బీచ్, ఆర్కే బీచ్, కైలాసగిరి, జాతీయ రహదారిపై సత్యం కూడలి, విమానాశ్రయం తదితర ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తారు. వీటితోపాటు మరిన్ని కీలక ప్రాంతాలను పర్యాటక ప్రచారానికి వేదికగా వినియోగించుకోవాలని పర్యాటకశాఖ భావిస్తోంది. "లెట్స్ వైజాగ్" పేరుతో.. ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి వీటిని ఏర్పాటుచేయాలని.. ప్రచారం ద్వారా మరింత మంది పర్యాటకులను ఆయా ప్రాంతాలకు ఆకర్షించేలా చేయాన్నది అధికారుల వ్యూహం.


పర్యాటకంపై మూడు జిల్లాల్లో పోటీలు..

సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర పర్యాటక శాఖ, ఆంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. పోస్టర్ పెయింటింగ్, పేపర్ ప్రజెంటేషన్, క్విజ్ పోటీలు, పర్యాటక ప్రాంతాల ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తోంది. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సెప్టెంబరు 6, 7, 8 తేదీల్లో ఈ పోటీలు జరగనున్నాయి. విజేతలకు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బహుమతులు అందించడానికి సన్నాహాలు చేస్తున్నారు.



సాగర తీరంలో అభివృద్ధిపై చర్చిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పర్యాటకశాఖ ఆర్డీ శ్రీరాములునాయుడు

డేగ కళ్లు



నడిరోడ్లపై హత్యలకు పాల్పడటం..

రహదారులపై నిలిపిఉన్న వాహనాలను మాయం చేయడం..

నడిచి వెళ్తోన్న మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలు తెంచుకుపోవడం..

దృష్టి మళ్లించి రూ.లక్షల నగదును దోచుకుపోవడం..

ఇటీవల నగరంలో ఏ మూల చూసినా ఇలాంటి ఏదో ఒక నేర ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. పేట్రేగుతున్న అసాంఘిక శక్తుల ఆనుపానులను నిగ్గు తేల్చేందుకు నగరంలోని ప్రతీ మూలలోనూ నిఘానేత్రం మాటువేయనుంది. 'స్మార్ట్ పోలీస్' వ్యవస్థను సుస్థిరం చేసే దిశగా చర్యలు వేగవంతమవుతున్నాయి.

జీవీఎంసీ, పోలీసు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కొత్త ప్రాజెక్టులకు ప్రణాళికలు

న్యూస్‌టుడే, పూర్ణామార్కెట్

నగర ప్రజల ప్రశాంత జీవనం కోసం శాంతిభద్రతలు, ట్రాఫిక్, నేర విభాగం, స్పెషల్ బ్రాంచ్ వంటి విభాగాలు కనిపెట్టుకొని ఉంటాయి. నగర పోలీసు యంత్రాంగంలో 1,565 మంది పనిచేస్తున్నారు. వీరిలో ఒక సీపీ, ఒక జేసీపీ, ముగ్గురు డీసీపీలు, నలుగురు ఏడీసీపీలు, ఏసీపీలు-15, సీఐలు-52, ఎస్సైలు-149, ఏఎస్సైలు-125, హెచ్‌సీలు-333, కానిస్టేబుల్‌లు-1182 మంది ఉన్నారు. వీరితో పాటుగా విధుల్లో సాయపడుతూ అవసరమైన సమయాల్లో ఆర్మ్‌డ్ రిజర్వు సిబ్బంది, హోంగార్డులు ఉండనే ఉన్నారు. ఇంతమంది ఉన్నా నగరంలో ఏదోమూల నేర ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. నేరం జరిగాక స్పందించేకంటే.. ముందే మేల్కొనే వ్యవస్థలను నిర్మించుకుని, బలోపేతం చేస్తే నగర ప్రజలకు ప్రశాంతత చేకూరుతుందంటే సందేహం లేదు. దీని కోసం నగరంలోని ప్రతీ కీలక కూడలినీ డేగకళ్లలాంటి సీసీ కెమెరాల పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పలు సంస్థల ఆధ్వర్యంలో...

★★ ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ ద్వారా నగర వ్యాప్తంగా 1500 కెమెరాలను అమర్చడానికి ఇప్పటికే మాట్రిక్స్ అనే సంస్థ పనులు ప్రారంభించింది.

★★ స్మార్ట్ సిటీ ప్రోగ్రామ్ కింద మరో 250 కెమెరాలను అమర్చడానికి ఎల్ అండ్ టీ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

★★ స్టాన్ పవర్ అనే సంస్థ 2011లో అప్పటి జీవీఎంసీ కమిషనర్ ఎంవీ సత్యనారాయణ, పోలీసు కమిషనర్ పూర్ణచంద్రరావు హయాంలో నగర వ్యాప్తంగా 94 కూడళ్లలో సిగ్నల్ వ్యవస్థతో పాటుగా కెమెరాలను అమర్చి ప్రకటనల హోర్డింగ్ ద్వారా వచ్చే ఆదాయం తీసుకోవడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాది కాలం పాటు పనిచేసిన గుత్తేదారు సంస్థ 63 కూడల్లో కెమెరాలను అమర్చగా 2014లో సంభవించిన హుద్‌హుద్ పెనుగాలులకు కెమెరాలు దెబ్బతిన్నాయి. రూ. 7.90 కోట్ల నష్టం వాటిల్లిందని స్టాన్ పవర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. తర్వాత కొన్నాళ్ల పాటు ఆ సంస్థ వారు ఒప్పందం నుంచి వైదొలిగారు. కెమెరాలను వదిలిపెట్టేసి వెళ్లిపోయారు. నాటి పోలీసు కమిషనర్ అమిత్‌గార్గ్ ఆయా కెమెరాలను బాగుచేయించి, నిఘాకోసం వినియోగించేలా చర్యలు తీసుకున్నారు.

94 కూడళ్లు... సుమారు 2వేల కెమెరాలు...

నగర వ్యాప్తంగా 94 ప్రధాన కూడళ్లు ఉన్నాయి. వాటిలో 448 కెమెరాలు అమర్చాలని అధికారులు తేల్చారు. గత మూడేళ్లలో 146 కెమెరాలు అమర్చారు. స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందిన నగరానికి నలువైపులా రక్షణ కల్పించే దిశగా పోలీసు, జీవీఎంసీ ఉన్నత స్థాయి అధికారులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ ద్వారా నగర వ్యాప్తంగా 1500 కెమెరాలను అమర్చడానికి మాట్రిక్స్ సంస్థకు, స్మార్ట్ సిటీ ప్రోగ్రామ్ ద్వారా మరో 250 కెమెరాలను అమర్చడానికి ఎల్ అండ్ టీ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. దీంతో పాటుగా గతంలో స్టాన్ పవర్ సంస్థ ఏర్పాటు చేసిన 146 కెమెరాలతో కలుపుకొని నగర వ్యాప్తంగా 1,896 నిఘా కెమెరాలు సిద్ధమవుతున్నాయి.




24 గంటలూ కనిపెడుతూనే ఉంటాం...

నగర వ్యాప్తంగా 1,896 కెమెరాలతో నిఘా కట్టుదిట్టం చేయడానికి ఇప్పటికే పనులు ప్రారంభించారు. మొత్తం కెమెరాలకు కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. నగర పోలీసు కమిషనర కార్యాలంలో నూతన భవనంలోని నాలుగో అంతస్తును కేటాయించగా జీవీఎంసీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఓ విభాగాన్ని ఏర్పాటుచేశారు. నగరంలో ప్రస్తుతం ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా అధిగమించే దిశగా అడుగులు వేస్తున్నాం. త్వరలో పూర్తి స్థాయిలో స్మార్ట్ సిటీ, స్మార్ట్ పోలీసింగ్ వ్యవస్థను చూడవచ్చు.

–డి.నాగేంద్రకుమార్, నగర సంయుక్త పోలీసు కమిషనర్

పోలీసు జీవీఎంసీ కమిషనర్‌ల కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్న కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఇలా ఉంటుంది



★ కింగ్‌జార్జి ఆసుపత్రి అస్తవ్యస్తంగా రహదారులు

★ యూజీడీ పనులతో పరిసరాలన్నీ బురదమయం

★ నడవలేక రోగుల ఆగచాట్లు

కుదురు లేని దారి... అడుగు పడేదెలా మరి?

న్యూస్‌టుడే, వన్‌టౌన్

వేల రోగులతో కిటకిటలాడే కింగ్‌జార్జి ఆసుపత్రిలో నడిచేందుకు ఒక్క దారీ కుదురుగా లేదు. 30 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉన్న ఆసుపత్రి ఆవరణలో దాదాపు 2 కిలోమీటర్ల నిడివి గల రోడ్లు ఉన్నాయి. కేజీహెచ్ నుంచి ఆంధ్ర వైద్య కళాశాలకు.. ఏఎంసీలో వివిధ విభాగాలతో పాటు, సూపర్‌స్పెషాలిటీ బ్లాకు వెళ్లే అన్ని రహదారులు ఛిద్రమయ్యాయి. ఆరు నెలల క్రితం జీవీఎంసీ ప్రారంభించిన భూగర్భ మురుగునీటి పారుదల (యు.జి.డి.) పనులు ఇంతవరకూ కొలిక్కి రాలేదు. యూజీడీ కోసం తవ్విన రహదారులను అలాగే వదిలేశారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో యూజీడీ కోసం తవ్విన గోతుల్లోకి నీరు చేరి అంతా అస్తవ్యస్తంగా తయారైంది.



కేజీహెచ్‌కు రోజూ రోగులు, వారి బంధువుల తాకిడి అధికంగా ఉంటుంది. దీనికి తోడు అంబులెన్సులు, కార్లు, ద్విచక్రవాహనాల రాకపోకలతో ఇరుకుగా ఉండే రహదారులు నిత్యం రద్దీగా కనిపిస్తాయి. ఈ తరుణంలో కురుస్తోన్న వర్షాలకు నీరు రోడ్లను ముంచెత్తుతోంది. వర్షం తగ్గినప్పటికీ గోతుల్లో నిలిచిన నీరు అలాగే ఉండిపోయింది. అసలే గతకుల రోడ్లు, ఆపై వర్షపు నీటితో పెద్దాసుపత్రి ప్రధాన రహదారులు బురద గుంటలను తలపిస్తున్నాయి. అలాంటి రోడ్లపైనే నెలలు నిండిన గర్భిణీలను, గుండె నొప్పితో బాధపడే రోగులను, నడవలేని స్థితిలో ఉంటే క్షతగాత్రులను, ప్రాణాపాయ స్థితిలో ఉండే రోగులను ఆక్సిజన్ సిలెండర్లతో సహా వార్డులకు తరలించాల్సి వస్తోంది. జరగరానిదేదైనా జరిగితే రహదారే మృత్యు మార్గంగా మారే పరిస్థితులున్నాయి.



మంగళవారం కురిసిన వర్షానికి నీటితో నిండిన రహదారి

ఈ ప్రాంతాలు మరీ దారుణం...

★ కింగ్‌జార్జి ఆసుపత్రిలో రోగ నిర్ధరణ పరీక్షల కేంద్రమైన మెడాల్ నుంచి ప్రసూతి వార్డు, ఐఆర్‌సీయూ, న్యూరాలజీ, ఎండోక్రైనాలజీ తదితర విభాగాలకు వెళ్లే రహదారి బాగా దెబ్బతింది. ఈ రహదారి మీదుగానే క్యాజువాల్టీ నుంచి రోగులను వార్డులకు తరలిస్తారు. ఇదే రోడ్డులో కార్డియాలజీ, సర్జికల్ వార్డులకు రోగులను పంపుతారు.

★ పిల్లల వార్డుకు వెళ్లే రోడ్డు కంకర తేలిపోయింది.

★ ఆసుపత్రి లోపలి నుంచి వైద్యకళాశాల/స్పెషాలిటీ బ్లాకు, మార్చురీలకు వెళ్లే రహదారులు ఛిద్రంగా మారిపోయాయి.

★ ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు పొందిన కేజీహెచ్‌కు మెరుగైన సేవల కోసం వచ్చే రోగులకు తొలి పరీక్ష రహదారుల రూపంలోనే ఎదురవడం విశేషం. భారీ వర్షాలు పడితే ప్రమాదాలు జరిగినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఓపీ బ్లాక్‌లో ఉండే ఔషధాల స్టోర్సు నుంచి మందులను వార్డులకు ఇవే రహదారులపై తరలిస్తారు. రహదారుల రూపంలో ప్రమాదం పొంచిఉంది.



చంటి పిల్లలతో బురదనీటిని దాడుతూ..



రహదారి మధ్యలో ప్రమాదకర గొయ్యి



యూజీడీ పూర్తయ్యాకే...

ఈ రహదారులన్నీ బాగుపడాలంటే అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనులు పూర్తవ్వాలని ఆసుపత్రి వర్గాలు స్పష్టంచేస్తున్నాయి. రహదారుల ఏర్పాటుకు రూ. 60 లక్షల వరకూ అవసరం ఉంటుంది. ప్రస్తుతం నిధుల లభ్యత కూడా లేదు. రహదారులు వేసే వరకైనా ప్రత్యామ్నాయంగా చేయాల్సిన ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో గతుకుల రోడ్లపైనే రోగులు, వారి సహాయకులు రాకపోకలు చేయాల్సి వస్తోంది.

Junior Inter

STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica*, *Plasmodium*, *Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net



ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ


రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

జీవో 279పై పోరాటం ఉద్ధృతం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశుద్ధ్య పనులను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగిస్తూ జారీచేసిన జీవో 279పై పోరాటం ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ నరసింగరావు అన్నారు. 279 జీవో రద్దు చేయాలని కోరుతూ బుధవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కార్మికుల కడుపుపై కొడుతోందన్నారు. గత 20 నెలలుగా రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తున్నా, వారిని పట్టించుకోకుండా వ్యవహరిస్తుందన్నారు. మనుషులను తొలగించి, యంత్రాలను ప్రవేశపెట్టి, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ఆయా టెండర్లు అప్పగించి లబ్ధిపొందాలని చూస్తోన్న ప్రభుత్వ వైఖరిని కార్మికులంతా గమనిస్తున్నారన్నారు. మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య పనిపై 40 వేల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, వారంతా రోడ్డున పడే అవకాశాలున్నాయన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, పురపాలకశాఖ అధికారులు సమ్మె నోటీసు ఇచ్చినా, స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. సామ్రాజ్యం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల్లో అత్యధికులు మహిళలు, దళితులేనని అలాంటివారి ఉద్యోగాలు తీసేయడానికి ప్రయత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు పి. రామచంద్రరావు, ఎం. శివలక్ష్మి, బి. సోమయ్య, ముత్యాలరావు, బలరాం, జ్యోతిబసు, ఇందివర తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కార్మికులు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు

వైద్యవిద్య కోర్సుల్లో మార్పులు, చేర్పులు అవసరం



మాట్లాడుతున్న డాక్టర్ రాజగోపాల్

సాగర్‌నగర్: ఆరోగ్య విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న వైద్య విద్యాకోర్సుల్లో కొత్త అంశాలను చేర్చి పాఠ్యప్రణాళికలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడు, సెంటర్ ఫర్ పాలసీ అండ్ ట్రైనింగ్ ఆఫ్ యాక్సెస్ టూ పెయిన్ రిలీఫ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రాజగోపాల్ పేర్కొన్నారు. గీతం వర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత వైద్య విద్యాకోర్సుల సిలబస్‌ను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూచనలతో 1997లో రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో సిలబస్‌లో మార్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోగికి చికిత్స జరిగే సమయంలోనే వారి మానసిక, శారీరక బాధలను అర్థం చేసుకుని తగిన సూచనలు చేయడం చికిత్సా విధానంలో అంతర్భాగంగా ఉండాలన్నారు. వైద్యవిద్యార్థులు వైద్యవిధానాలతో పాటు రోగితో వ్యవహరించే పద్ధతులు జీవితంపై భరోసా కల్పించే విధంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు.

సాహస బాలల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: న్యూదిల్లీ ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఛైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 2017 సంవత్సరానికి సాహస బాలల అవార్డుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా శిశు సంక్షేమశాఖ పథక సంచాలకులు చిన్మయిదేవి తెలిపారు. 1-7-2016 నుంచి 30-6-2017 మధ్యకాలంలో ప్రాణాలకు తెగించి ఎవరినైనా ప్రమాదం నుంచి కాపాడినా, సామాజిక నేరాలను ధైర్యంగా ఎదురించటం వంటి సాహసాలు చేసిన 6 నుంచి 18 సంవత్సరాల బాలబాలికలు సాహసబాలల అవార్డుకు అర్హులన్నారు. అర్హతలు కలిగిన వారు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఎంవీపీకాలనీ సెక్టారు-9లోని మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

కరాస, న్యూస్‌టుడే: ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును పక్కన పెట్టి విశ్రాంత ఉద్యోగులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చే పింఛను సొమ్ము కనీసం ఆసుపత్రి ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిటూ నాయకుడు జి.ఎస్. రాజేశ్వరరావు మాట్లాడుతూ కనీస పింఛను రూ. 6,500 ఇవ్వాలని, 2 ఏళ్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సుధాకరరావు, అధ్యక్షుడు వై. కృష్ణారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

భక్తి భావం పెంపొందించడమే లక్ష్యం

సింహాచలం: మారుమూల ప్రాంతాల్లోని భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందించాలని ఆలయ ఏఈవో ఎంవీ కృష్ణమాచార్యులు అన్నారు. సింహగిరిపై బుధవారం నిర్వహించిన భజన బృందాల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర దేవాదాయశాఖ ఆధ్వర్యంలో, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పాడేరు, మాడుగుల ప్రాంతాలకు చెందిన 15 మంది సభ్యులు శిక్షణ పూర్తి చేసుకోగా వారికి స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులంతా గ్రామీణ ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచారం చేయాలని ఏఈవో పిలుపునిచ్చారు.



అప్పన్న ఆలయంలో భజన బృందం సభ్యులు

అధ్యాపక ఖాళీలను భర్తీచేయాలి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టు ఖాళీలను భర్తీ చేయాలని ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్ ఆచార్య ఎస్. విజయ రాజు, ఉప ఛైర్మన్ ఆచార్య నర్సింహారావులను ఏయూ రీసెర్చ్ స్కాలర్స్ కోరారు. ఏయూ పర్యటనకు వచ్చిన వారిని వర్సిటీ స్కాలర్స్ పితాని ప్రసాద్, చదువుల ఆశాకిరణ్, దాసరి శ్యామ్‌చంద్రశేషులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన కౌన్సిల్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.



విజయరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్కాలర్సు

కొత్త నోట్లు కళకళ..

పరవాడ, న్యూస్‌టుడే: నాణేలు, నోట్ల సేకరణలో అభిరుచి కలిగిన పరవాడ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కె. గంగాధర్ ఇటీవల రిజర్వుబ్యాంకు విడుదల చేసిన కొత్త రూ. 200, రూ. 50 నోట్లను సేకరించారు. రూ. 200 నోటు ఆరంజ్ రంగులో ఉండి ముందు భాగంలో గాంధీ చిత్రం, వెనుక భారతీయ సంస్కృతికి అద్దం పట్టే సాంచీ స్తూపం చిత్రం ముద్రితమై ఉంది.

★ రూ. 50 నోటు నీలిరంగులో ఉండి ముందు భాగంలో గాంధీ చిత్రం, వెనుక యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన హంపీ దేవాలయం చిత్రం ముద్రితమై ఉంది. ఈ రెండు నోట్లు చూడడానికి ఆకర్షణీయంగా ఉన్నాయి. ఇవి పది రోజుల్లోగా బ్యాంకులకు అందుబాటులోకి రానున్నాయి.





కొత్త రూ.200, రూ.50నోట్లను చూపిస్తున్న గంగాధర్

ఆధ్యాత్మిక గురువు సైపుద్దీన్ తిరుగు పయనం

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ ముబారక్ కాలనీకి విచ్చేసిన ముస్లింల ఆధ్యాత్మిక గురువు, దావూదీ బొహ్రా తెగల నాయకుడు డాక్టర్ సయ్యద్‌నా ముఫదల్ సైపుద్దీన్ బుధవారం తిరిగి కొలంబోకు పయనమయ్యారు. ఇక్కడ కాలనీలో ఐదు రోజుల పాటు ముస్లిం మత సంప్రదాయాల ప్రకారం ప్రతి నివాసంలో సామూహిక, ఇతిహాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పండగ వాతావరణం నెలకొంది. ఆయన ఆశీర్వాదం తీసుకునేందుకు ముస్లింలు పోటీ పడ్డారు. కార్యక్రమ నిర్వాహకులు ముస్తాఫా జోహార్, ఎం. అబ్బీర్ మద్రాస్‌వాలా, ఎం. జాఫర్ మసాలియా, అఖిల్‌రాజా తదితరులు ఆయనకు ఘనంగా సత్కరించారు.



సైపుద్దీన్ ఆశీర్వాదం తీసుకుంటున్న ముస్లిం సోదరులు



విమాన రెక్కల్లోని చక్రాల్లో పక్షి ఇరుక్కుపోవడంతో... బుధవారం అత్యవసరంగా విమానాన్ని విమానాశ్రయంలో ల్యాండింగ్ చేశారు. దీంతో వేచి ఉన్న ప్రయాణికులను పై చిత్రంలో చూడవచ్చు. (పూర్తి వివరాలు ప్రధాన సంచికలో...)

రండి.. శిక్షణ పొందండి

● ఎగుమతి-దిగుమతి వ్యాపారావకాశాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు విశాఖలో వర్క్‌షాప్ ● ఈనాడు-ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

హైదరాబాద్: అంకుర సంస్థలు ఏర్పాటు చేసి, ఎగుమతి, దిగుమతి వ్యాపారం చేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో బిజినెస్ వర్క్‌షాప్ (వ్యాపార కార్యశాల) నిర్వహించనున్నారు. సెప్టెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు ఈ వర్క్‌షాప్ విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లోని డాల్ఫిన్ హోటల్‌లో జరగనుంది. మూడు రోజుల పాటు, రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలతో పాటు అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు ఏ వ్యాపారాలకు అనుకూలంగా ఉన్నాయో తెలుపుతారు. కొత్త సంస్థ ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానాలు, లైసెన్సులు పొందడం ఎలానో విశదీకరిస్తారు. ఏ ఉత్పత్తికి సంబంధించి వ్యాపారం చేస్తామో, దాని విశ్వసనీయ ఖాతాదారులు, సమాచారం పొందడం ఎలానో నేర్పుతారు. ఎగుమతులు/ దిగుమతుల ధరలు, కాంట్రాక్టులు ఎలా చేసుకోవాలి, అంతర్జాతీయ చెల్లింపులు- లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ), రుణం పొందడం ఎలా, సురక్షితంగా చెల్లింపులు ఏ విధంగా పొందొచ్చు, కస్టమ్ అనుమతులు పొందడం, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను తమ వ్యాపారాలకు ఎలా వేదికగా చేసుకోవచ్చో వివరిస్తారు. ఈ శిక్షణకు రుసుము రూ. 9500. ఆసక్తి కలిగిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఇప్పటికే వారి పేర్లను నమోదు చేసుకున్నారు. మరిన్ని వివరాలకు 8008500280, 9618775577 నెంబర్లలో సంప్రదించవచ్చు.

✦ యూజీడీ లీకులతో ఇళ్లలోకి చేరుతోంది
✦ ఎంవీపీలో తరచూ ఇదే సమస్య

మురుగునీరు తోడిపోసుకొంటున్నారు..





ఇళ్లలోకి చేరిన మురుగునీరు

ఎంవీపీకాలనీ, న్యూస్‌టుడే

భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ (యూజీడీ) ఎంవీపీ కాలనీ అభివృద్ధికి చిహ్నంగా ఉండేది... అదే యూజీడీ నేడు ఎంవీపీకి పెద్ద తల నొప్పిగా మారింది. ఎక్కడ పడితే అక్కడ యూజీడీ మ్యాన్‌హోల్స్ లీకులు వీధుల్ని కాలువలుగా మారుస్తున్నాయి. ఇక వర్షం పడిందంటే కాలనీ వాసులు భయపడుతు న్నారు. వర్షపు నీటికి యూజీడీ లీకులు తోడై వీధులు మురుగుమయమవుతు న్నాయి. ఇళ్లలోకి చేరుతున్నాయి. మంగ ళవారం భారీ వర్షానికి యూజీడీ లీకై సెక్టారు-10లోని చివర వీధి (ఎ.పి. టూరిజం హరిత రిసార్ట్స్ వెనుక వీధి)లో యూజీడీ మ్యాన్ హోల్ లీకేజ్ కావటంతో మురు గునీరంతా రహదారులపై నిండిపోయింది. ఇరువైపులా కాలువలు లేకపోవటంతో మురు గునీరు ఇళ్లలోకి చేరింది. వర్షపు నీటితో పాటు మురుగునీటిని కూడా బయటకు తోడుకోవాల్సి వచ్చింది.

బీఛీ



వ్యర్థ భరితంగా రుషి కొండ బీచ్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే : ఎక్కువమంది పర్యాటకులు సందర్శించే బీచ్‌లలో రుషికొండ ప్రధానమైంది. అయితే రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరంలోని వివిధ ప్రాంతాల కాలువల్లోని మురుగు సముద్రంలో కలుస్తూ చెత్త, వ్యర్థాలు బీచ్‌కు కొట్టుకొచ్చాయి. వినాయక నిమజ్జనాల్లో చెత్త కూడా తీరంలో పేరుకుంది. సుందరంగా ఉండాల్సిన సదరు తీరం పరిసరాలు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. దీ నిపై టూరిజం ఇంజినీరింగ్ విభాగం ఏఈ సీహెచ్. అరుణ వద్ద ప్రస్తావించగా.. బీచ్‌లో శుభ్రత చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జీవీఎంసీదేనని పేర్కొన్నారు.







రెండు రోజులుగా పడిన వర్షాలకు పాండురంగాపురం దిగువన సాగర తీరంలో కోతకు గురైన ఇసుక తిన్నెలు.

టీబీ ఆసుపత్రికి త్వరలో రెండు వెంటిలేటర్లు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రిని బుధవారం డి.ఎం.ఇ ఎస్. సుబ్బారావు పర్యటించారు. ఆసుపత్రిలో ఉన్న వసతులను పరిశీలించారు. అనంతరం వార్డుల్లో ఉన్న సమస్యలను సూపరింటెం డెంట్ గోరంట్ల సాంబశివరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వైన్‌ఫ్లూ వార్డులో పర్యటించారు. వెంటిలేటర్ల కొరత గురించి తెలుసుకొని త్వరలో రెండు వెంటి లేటర్లు అందజేస్తామన్నారు. అనంతరం పరి సరాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. డాక్టర్ బాబ్జీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సింహగిరిపై జలధారల పరవళ్లు

సింహాచలం, న్యూస్‌టుడే: ప్రకృతి సోయ గాల సుందర మనోహర గిరి సింహగిరిపై పాల నురగలాంటి నీటి ప్రవాహంతో గంగ ధార, ఆకాశధార, చాకిధార నీటి సవ్వడులు భక్తులకు ఆధ్యాత్మికానందం, ఆహ్లాదాన్ని కల్గిం చాయి. ఇప్పటి వరకు అంతంత మాత్రంగా ప్రవహించిన జలధారలు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ధారల నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. కొండ మెట్ల మార్గంలో ఆకాశధార, చాకిధారల అందాలు తిలకించేందుకు భక్తులు ఆసక్తి చూపారు.



మెగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు పాల్గొనాలి



ఆచార్య పాల్

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: ఏయూలో సెప్టెంబరు 1న జరిగే మెగా రక్తదాన శిబిరంలో ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయాలని జాతీయ సేవా పథకం సమన్వయ కర్త ఆచార్య ఎన్.ఎ.డి.పాల్ కోరారు. ఏయూ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులతో కలిసి క్యాంపస్‌లో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ఏటా మాదిరిగానే వర్సిటీ ఆవరణలో మెగా రక్తదాన శిబి రాన్ని సెప్టెంబరు 1న ఏయూ స్నాత కోత్సవ మందిరంలో జరు పుతున్నామన్నారు. ఎన్. ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎన్.సి.సి. కేడెట్‌లు, నగర పౌరులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయా లని కోరారు. అత్యధికంగా రక్తదానం చేసిన కళాశాలకు ప్రత్యేక ట్రోఫీ అందిస్తామన్నారు. అత్యధికంగా రక్తదానం చేసిన విద్యా ర్థులకు కూడా ప్రత్యేక బహుమతు లుంటాయన్నారు. పాల్గొనే వారి వివ రాలను ఆయా కళాశాలల ప్రిన్సిపళ్లు, ఎన్.ఎస్.ఎస్. అధికారుల సహకా రంతో అందించాలని కోరారు.

కుటుంబాల చెంతకు చిన్నారులు



చిన్నారులను రైలులో పశ్చిమబంగా తీసుకెళ్తున్న ఐసీపీఎస్ సిబ్బంది

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: విశాఖ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగు తున్న 23 మంది చిన్నారులను రైల్వే పోలీ సులు రక్షించగా, వారిని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ నెల 25న రైల్వేస్టేషన్‌లోని ఒకటో నెంబరు రైల్వే ప్లాట్ ఫారంపై సుమారు 23 మంది ముస్లిం చిన్నా రులను రైల్వే పోలీసులు గుర్తించి అదుపు లోకి తీసుకున్నారు. గాజువాక మదర్సా నుంచి రాజమహేంద్రవరం మదర్సాకు వెళ్తు న్నామని వీరు చెప్పినా వీరి వద్ద కాకినాడ టిక్కెట్లు లభించాయి. వీరిని సాతి రైల్వే ఛైల్డ్‌లైన్ సహకారంతో బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టారు. వీరందరిని తాత్కాలికంగా ప్రభుత్వ బాలుర వసతిగృహంలో ఉంచి పశ్చిమబంగా ఉత్తర దిన జపూర జిల్లా బాలల సంక్షేమసమితికి సమాచారం అందించారు. అక్కడి అధికారులు చిన్నారుల తల్లిదండ్రు లతో మాట్లాడారు. సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు చిన్నారు లను స్వగ్రామాలకు తరలించాల్సిందిగా ఆదేశించారు. దీంతో బాలల సంరక్షణ విభాగం సిబ్బంది ఆనంద్, మనోహర్, ప్రత్యేక పోలీసు విభాగం నుంచి ఐదుగురు పోలీసు ప్రతినిధులు, సాతి రైల్వే ఛైల్డ్‌లైన్ నుంచి రమణ, ప్రశాంతిలతో కలిసి ఆ రాష్ట్రం వెళ్లి చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

బేడామండపం తీరు చూడండి..

పద్మనాభం, న్యూస్‌టుడే: వర్షాలకు పద్మనాభం క్షేత్రం లోని శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయంలోని బేడా మండపం కారిపోతోంది. 16వ శతాబ్దంలో విజయనగరం మహారాజుల కాలంలో నిర్మించిన ఈ మండపానికి చాలాకా లంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ కారి పోతోంది. సింహాచలం దేవస్థానం అనుబంధ దేవాల యంగా ఉన్న ఈ ఆలయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయ ఆవరణలోని గోదాములు, స్వామి వారి వంటశాల, కార్యాలయ భవనం పూర్తిగా శిథిలమైనా నేటికీ వాటిని తొలగించలేదు. అధికా రులు తక్షణమే స్పందించి ఆలయానికి మరమ్మతులు చేప ట్టాలని భక్తులు కోరుతున్నారు.




బేడా మండపంలో కారిపోతున్న దృశ్యం



వర్షానికి చిత్తడిగా మారిన ఆలయం

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?





పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు.

ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– డి. శ్రీలత, హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


– మా.శ్రీ. రాజు, పాల్వంచ

చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


– ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?


a


b


c


d


దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?


ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

జవాబులు: రాయగలరా: 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey ... Season ...

a, c

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net



ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?
– టి. రజని, దేవరపల్లి

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా:** **పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందోబ్రహ్మ రిపీట్

01:15 డిజె రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే.. పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందోబ్రహ్మ

10:15 డిజె

10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి,** **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు,** **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

నగరంలో ఈనాడు

పి.సి.ఎల్ రిఫైనరీ సి గేటు వద్ద స్వచ్ఛభారత్ ★ **10.30 గంటలకు** గాజువాక ఎస్.బి.టి హోటల్లో సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం★ **10 గంటలకు** ఘంటశాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరుద్ర జయంతి కార్యక్రమం ★ **11 గంటలకు** జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వంటగ్యాస్ రాయితీ ఎత్తివేసే చర్యలకు నిరసనగా ధర్నా ★ బుల్లయ్య కళాశాల దరి అంబేడ్కర్ భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ సమావేశం ★ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శాంతి దినోత్సవం★ **మధ్యాహ్నం 3 గంటలకు** రైల్వే న్యూకాలనీ కె.ఎన్.ఎం బాలికల ఉన్నత పాఠశాలలో వృక్ష మిత్రా కన్నమ శ్రీనివాసరావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో 18వ అవార్డుల వార్షికోత్సవం★ **సాయంత్రం 5.30 గంటలకు** రామ్‌నగర్ లయన్స్ క్లబ్‌లో భారత అంతర్గత శిశుపాలవధ సాహిత్య సురభి కార్యక్రమం★ **6 గంటలకు** లలితా పీఠంలో కన్యా శుల్కం పాత్రలపై ప్రసంగం.

★ **ఉదయం 9 గంటలకు** ప్రేమ సమాజం ఆడిటోరియంలో లాల్‌నాయక్, యోగానందన ట్రస్టుల ఆధ్వర్యంలో మ్యాగ్నెటో థెరపీపై శిక్షణ ప్రారంభం ★ **9.30 గంటలకు** హెచ్.

తెరపై ఈనాడు

అర్జున్‌రెడ్డి : కిన్నెర, మెలోడి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.40, 10.10), ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (11.00, 2.30), వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహస్క్రీన్-1, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2,

వివేకం : సంగం, కామేశ్వరి, విమాక్స్-3, లీలామహల్, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (6.30, 9.45)

ఆనందో బ్రహ్మ: శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2

వివిపి-2: శ్రీవెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్

ANNABELLE: CREATION: రమాదేవి (3.00)

A GENTLEMAN - SUNDAR SUSHEEL RISKY: రమాదేవి (11.00, 6.30, 10.00)

నేనే రాజు నేనే మంత్రి: జోతి, శ్రీరామ, ఊర్వశి

జయ జానకి నాయక: శరత్, విమాక్స్-1

ఫిదా : జగదాంబ

గౌతమ్‌నంద: గోకుల్

బాక్సర్ సుదర్శనరావు మృతి



విశాఖ క్రీడలు: జాతీయస్థాయి బాక్సర్, రిఫరీ ఎస్. సుదర్శనరావు బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. సుదర్శనరావు స్టీల్ ప్లాంటులో ఛార్జ్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అఖిల భారత స్టీల్ ప్లాంటు బాక్సింగ్ పోటీల్లో పలు పతకాలు గెలుపొందారు. బాక్సింగ్ క్రీడలో రిఫరీగా వ్యవహరిస్తూ అద్భుతమైన నిర్ణయాలు వెల్లడిస్తూ పలువురి మన్ననలు పొందారు. సుదర్శనరావు మృతి పట్ల ఎ.పి.బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు, నగర టాస్క్‌ఫోర్సు ఏసీపీ ఐ.చిట్టిబాబు, జిల్లా బాక్సింగ్ సంఘం కార్యదర్శి, రైల్వే క్రీడా సంఘం ప్రధాన కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి, ద్రోణాచార్య పురస్కార గ్రహీత ఐ.వెంకటేశ్వరరావులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తిరుమల దర్శిని

వసతి: రూ.500: నవంబరు 1 నుంచి డిసెంబరు 26 వరకు, రూ.100: నవంబరు 1 నుంచి డిసెంబరు 26 వరకు, రూ.50: ఖాళీలు లేవు, శ్రీనివాసం (రూ.200): నవంబరు 1 నుంచి డిసెంబరు 26 వరకు, దర్శనం: రూ.50: ఖాళీలు లేవు, రూ.300 (శీఘ్రదర్శనం): సెప్టెంబరు 11 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 19, 23, 24 నుంచి అక్టోబరు 9 వరకు, అక్టోబరు 13, 14, 15న తప్ప) ఖాళీలున్నాయి. **నోట్: దర్శన, వసతి వివరాలు :** సెప్టెంబరు 2 నుంచి డిసెంబరు 29 వరకు గల సమాచారం మాత్రమే **కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం సెప్టెంబరు 10 వరకు ఖాళీలున్నాయి.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176.

వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 85; లైవ్: 100; డ్రెస్డ్: 140; స్కిన్‌లెస్: 165.

(కిలోకి – రూపాయలలో)

జనాలపైకి దూసుకెళ్లిన కారు
తప్పిన ప్రమాదం

గురుద్వారా, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి మద్యం తాగి నిర్లక్ష్యంగా కారు నడపిన సంఘటన బుధవారం రాత్రి సత్యం కూడలిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్యం కూడలి నుంచి సీతమ్మధార వెళ్లే మార్గంలో సిగ్నల్ పడటంతో వాహనదారులందరూ ఆగి ఉన్నారు. ఈ లోపు ఓ వ్యక్తి మద్యం తాగి ఎరుపురంగు కారుతో వేంగా వచ్చి ఆగి ఉన్న కారును ఢీకొట్టాడు. ప్రమాదంలో కారు వెనుకభాగం దెబ్బతింది. ఈ దృశ్యాన్ని అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ గమనించారు. బాధిత కారు యజమానితో కలసి అతన్ని ప్రశ్నించడానికి వెళ్లారు. వారిని చూసి మద్యం మత్తులో ఉన్న వ్యక్తి సిగ్నల్ పడకుండానే కారుతో వేగంగా కూడలి దాటి అటుగా వెళ్తున్న జనాబా మీదకు దూసుకెళ్లి పరారయ్యాడు. దీన్ని గమనించి, రహదారి దాటుతున్న విద్యార్థులు పక్కకు తప్పుకోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. నిందితుడిని గుర్తించడానికి పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

పాతనగరానికి కొత్త రూపు

- ✦ స్వచ్ఛ సర్వేక్షణ్‌తో పారిశుద్ధ్య సమస్యలకు చెక్
- ✦ చెత్త తరలింపుపైనా పక్కాగా చర్యలు


చెత్తను తరలిస్తున్న వాహనం

న్యూస్‌టుడే, కార్పొరేషన్

కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ దేశంలోని 10 లక్షల జనాభా దాటిన నగరాలలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించింది. గత మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం సర్వేలు నిర్వహించి, ఆయా నగరాలకు ర్యాంకులను ఇస్తోంది. ఉత్తమ ర్యాంకులు సాధించిన నగరాలకు ఎలాంటి ఆర్థికపరమైన సహకారం లేకపోయినా, ప్రజలు గతంలో వలే వ్యాధుల బారిన పడకుండా, పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకుంటున్నారు. తద్వారా మేలు జరుగుతోంది. విశాఖ నగరానికి 2016లో స్వచ్ఛతలో 8వ ర్యాంకు, 2017లో 3వ ర్యాంకు లభించింది. దీంతో 2018లో ఆ ర్యాంకును మరింత మెరుగుపరచుకోవడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహణతో నగరంలోని దక్షిణ నియోజకవర్గంపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడ నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతుండటంతో మురికికూపంలో ఉన్న ఇక్కడి ప్రజల జీవనంలో మార్పులు వస్తున్నాయి. 2018 సర్వేకు సిద్ధపడుతూ జీవీఎంసీ తీసుకుంటున్న చర్యలు పాత నగరానికి ఎంతో మేలు కలిగించేలా ఉంటున్నాయి.


ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా పొడిచెత్తను వేరు చేసిన దృశ్యం


చెత్త తరలింపు కేంద్రంలో నిల్వ ఉన్న చెత్త

2017 ర్యాంకులో మరుగుదొడ్ల నిర్మాణం...

2017లో ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5వ ర్యాంకు సాధించడానికి ప్రధాన కారణం మరుగుదొడ్ల నిర్మాణమే. 2016లో అప్పటి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ నగరంలో 14 వేల మరుగుదొడ్లు నిర్మించారు. వాటితోపాటు నగరంలోని 269 సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులు చేశారు. వాటిలో 123 సామాజిక మరుగుదొడ్లు ఒక్క పాతనగరంలోను ఉన్నాయి. కొత్తగా 263 సామాజిక మరుగుదొడ్లను అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో విశాఖను బహిరంగ విసర్జన రహిత నగరంగా గుర్తించారు. పాత నగరంలో కాల్వలు, గెడ్డల పక్కన చిన్నారులు, పెద్దలు విసర్జన కోసం వినియోగించే ప్రాంతాలను గుర్తించి, వాటికి సమీపంలో సామాజిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. దీంతో దాదాపు 90 శాతం విసర్జనకు దూరంగా ఉంటున్నారు.

ఎక్కడికక్కడే చెత్త విభజన, తరలింపు...

జీవీఎంసీ పరిధిలోని జోన్-2, జోన్-3, జోన్-4 ప్రాంతాలకు చెందిన చెత్తనంతటినీ, పాత నగరంలోని టౌన్ కొత్తరోడ్డులో ఉన్న చెత్త తరలింపు కేంద్రానికి తీసుకువచ్చి, అక్కడ బరువు లెక్కించి, తిరిగి కాపులుప్పాడ పంపిస్తున్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చెత్త నిల్వ ఉండటంతో విపరీతమైన దుర్వాసనలో మగ్గిపోవాల్సి వస్తోంది. తాజాగా జీవీఎంసీ కమిషనర్ తీసుకున్న నిర్ణయంతో అర టన్ను చెత్త కూడా తరలింపు కేంద్రంలో ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేయనున్నారు. ఎప్పుడు వచ్చిన చెత్త అప్పుడే వ్యానులో నుంచి నేరుగా లారీలోకి ఎగుమతిచేసి తరలించడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఘనవ్యర్థాల నిర్వహణతో ఈ ప్రాంతానికి వచ్చే చెత్త తగ్గిపోగా, వచ్చిన కొద్దిపాటి వ్యర్థాలను కూడా వెనువెంటనే తరలించేలా ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతానికి దశాబ్దాల తరబడి ఉన్న చెత్త సమస్య పరిష్కారం కానున్నది.

ప్రస్తుత సర్వేతో మరింత లాభం...

2018లో కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ఇవ్వనున్న స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు కోసం జీవీఎంసీ రూ. 16 కోట్లతో వివిధ పనులు చేపడుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఘనవ్యర్థాల నిర్వహణకు పెద్దపీట వేయాలని కమిషనర్ హరినారాయణన్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వార్డుల్లో ఎక్కడికక్కడ చెత్తను తడి, పొడిగా విభజించాలని, తడి చెత్తను వర్మీ కంపోస్టుగా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీనికి కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకురావాలని కోరడంతోపాటు, జీవీఎంసీ కూడా కొన్ని ప్రాంతాలను గుర్తించి, వాటిలో వర్మీ కంపోస్టు తయారు చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తుంది.

'స్కంద గణపతి'గా అలరించి...

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆశీలుమెట్ట సంపత్ వినాయకుడు స్కంద గణపతి అవతారంలో దర్శనమిచ్చారు. వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం వినాయకుణ్ని ఆకర్షణీయంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయాధికారులు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. 1500 మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. బుధవారం ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.


స్కంద గణపతి అవతారంలో సంపత్ వినాయకుడు

పారిపోతే... పట్టుకునేదెలా...?

వివిధ కేసుల్లో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ఖైదీలను బుధవారం పోలీసులు కేంద్ర కారాగారం నుంచి నగరంలోని జిల్లా కోర్టుకు తీసుకొచ్చారు. తిరిగి కారాగారానికి తరలించే సమయంలో వారందరినీ కోర్టు ఆవరణలోనే వాహనాల్లో ఎక్కించి తీసుకెళ్లాలి. అలా కాకుండా కోర్టు బయట రోడ్డుకు ఆవతల వైపున వాహనాలను నిలిపి ఉంచారు. రోడ్డుపై ట్రాఫిక్‌ను ఆపి ఖైదీలను నడిపించుకుంటూ తీసుకెళ్లి వాహనాల్లో ఎక్కిస్తున్న చిత్రమిది. ఆ సమయంలో ఖైదీలెవరైనా పోలీసులకు ఎదురు తిరిగినా, ప్రయాణికులపై దూకుడు ప్రదర్శించి తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– చిత్రం : గోపి, ఈనాడు




మాట్లాడుతున్న ఇషా స్పిరిచ్యువల్ ఫౌండేషన్ వలంటీర్, హాజరైన విద్యార్థినులు

నదుల సంరక్షణతోనే జల సంక్షోభ నివారణ

కూర్మన్నపాలెం (కాపుజగ్గరాజుపేట), న్యూస్‌టుడే: నదుల సంరక్షణతోనే భవిష్యత్తులో జల సంక్షోభాన్ని అధిగమించవచ్చని ఇషా స్పిరిచ్యువల్ ఫౌండేషన్ వలంటీర్స్ ప్రతినిధి తెలిపారు. బుధవారం కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, ఇషా ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో నదుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల జల సంరక్షణ విధానాలు వివరించి ఇందులో మొక్కలు నాటడం ప్రధానమైనదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి నిల్వలు పెంచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రిన్సిపల్ ఎ.శేషారావు మాట్లాడుతూ నీటి సంరక్షణపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ పీఎస్.రవీంద్ర, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ సంచాలకునిగా రామకోటి



కరాస, న్యూస్‌టుడే: మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని కార్మిక రాజ్య బీమా సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో ప్రస్తుత సహాయ సంచాలకునిగా పని చేస్తున్న బి.రామకోటి సంచాలకునిగా పదోన్నతి పొందారు. ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు అందాయన్నారు. ఆయన గతేడాది జూన్ నుంచి ఇక్కడి కార్యాలయంలో జేడీగా పని చేస్తున్నారు.